ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -258 | పేజీలు - 12 వెల - 03/- | గురువారం 01 జనవరి 2026

# న్యూ ఇయర్ జోష్

## నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం
## మ్యూజిక్‌తో హోరెత్తిన హోటళ్లు



విశాఖపట్నం, **డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
న్యూ ఇయర్ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ ఈవెంట్ కోసం అన్ని హోటళ్లు ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. రాత్రి ఎనిమిది గంటల నుంచే డీజే మ్యూజిక్, పసందైన వంటకాలతో ఆహుతులను అలరించాయి. నోవాటెల్ హోటల్‌లో మాఫియా థీమ్‌తో ఒక పార్టీ, జంగిల్ పేరుతో మరో పార్టీ నిర్వహించారు. ది పార్క్ హోటల్‌లో కాస్మిక్ రోబోతే డీజే వాయించారు. ఫ్యాషన్ షో నిర్వహించారు. గ్రహాంతర వాసుల వేషాలతో డ్యాన్సులు చేశారు. లాసన్స్ బే కాలనీలోని గాదిరాజు ప్యాలెస్‌లో ప్రత్యేక సంగీత కార్యక్రమం ఏర్పాటుచేశారు.మిగతా 2లో...

# గిగ్ వర్కర్ల సమ్మె విజయవంతం

### దిగొచ్చిన ఫుడ్ యాప్‌లు
### డెలివరీ బాయ్స్‌కు ప్రోత్సాహకాలు పెంపు




# భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం ప్రళయ్



**ఒకే లాంచర్ నుంచి రెండు 'ప్రళయ్' క్షిపణులు..**
**. ప్రయోగం విజయవంతం**
**వరుసగా రెండు మిస్సైల్స్ పరీక్ష విజయవంతం**
**150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా**
**డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్**
**త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు**

ఒడిశా **డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. బుధవారం ఒడిశా తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను స్వల్ప వ్యవధిలో ప్రయోగించి వాటి సామర్థ్యాన్ని విజయవంతంగా పరిశీలించారు. యూజర్ ఎవాల్యుయేషన్ ట్రయల్స్‌లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ మిగతా 2లో...

# ఏ ఫర్ ఆంధ్రా

## 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది: మంత్రి నారా లోకేశ్

### మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల

**ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు**
**ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్**
**రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్**



అమరావతి,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మిగతా 2లో...

# గిరిజన మహిళలకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సర కానుక



## సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో**
**దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మాణం**
**వైద్య నిపుణుల సూచనలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు సన్నద్ధం**

అమరావతి,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత తదితర రుగ్మతలకు కారణమవుతున్న సికిల్ సెల్ ఎనేమియా నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు కానుందిమిగతా 2లో...

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో డిసెంబర్‌కు సంబంధించిన రూ.713 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు బుధవారం డిసెంబర్ నెలకు చెందిన రూ.713 కోట్ల బిల్లులను విడుదల చేశారు. ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామంటూ ఉద్యోగ సంఘాలకు ప్రజా ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూన్ నెలాఖరులో రూ.183 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత ఆగస్టు నుంచి ప్రతినెలా కనీసం రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వచ్చింది. ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్స్‌లకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది. డిసెంబర్‌కు సంబంధించి రూ.713 కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మిగతా 2లో...



# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

### వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక



నెల్లూరు,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)** :ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలనిమిగతా 2లో...

# ఏపీలో పింఛన్ల పండగ..

**శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత**
**నూతన సంవత్సరం సందరరేగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ**
**రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల**
**శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న**



# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

**-ఏపీ ప్రతిపాదనలను అడ్డుకుంటా**
**ంకేంద్రంపై ఒత్తిడితో పాటు న్యాయ పోరాటం చేస్తాం**
**: నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



హైదరాబాద్డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)
గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యూనల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు.మిగతా 2లో...

# “ఏ ఫర్ ఆంధ్రా“... ‘మనీకంట్రోల్‘ ఇదే చెబుతోంది: మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై ‘ఏ టు జడ్‘ పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా ‘ఏ‘ అక్షరంతో మొదలవ్వగా.. దానికి ‘ఏ ఫర్ ఆంధ్రా‘ అని నామకరణం చేయడం విశేషం.దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. “2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గాఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది“ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొన్నట్లు సమాచారం. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం ప్రళయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ప్రయోగించిన రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించాయని అధికారులు తెలిపారు. చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును ధృవీకరించుకున్నారు. డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.‘ప్రళయ్‘ క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సాలిడ్ ప్రొపెల్లెంట్ క్వాసీ-బాలిస్టిక్ మిసైల్. అత్యాధునిక నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలతో పనిచేసే ఈ క్షిపణి.. వివిధ రకాల వార్‌హెడ్‌లను మోసుకెళ్తూ శత్రువుల స్థావరాలపై విరుచుకుపడగలదు. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (=జ×)తో పాటు పలు డీఆర్డీవో ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (దీఙా) వంటి సంస్థల సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు.ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సాల్వో లాంచ్ విజయవంతం కావడంతో క్షిపణి విశ్వసనీయత నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంపై డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.. త్వరలోనే ఈ క్షిపణి వ్యవస్థను సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.

# న్యూ ఇయర్ జోష్

(మొదటి పేజీ తరువాయి)

దీనికి ‘పాడుతా తీయగా...’ విజేత సార్థక్, జీ సరిగమప, మా సూపర్ సింగర్ ఫైనలిస్ట్ సింగర్ అమితలతో డీజే సన్నీ హాజరయ్యారు. ఇంకా గ్రీన్ పార్క్, డాలిాన్సే, వెస్ట్ బెస్టర్న్, ఫోర్ పాయింట్స్, ఎలిగెంట్ హోటళ్లలో గాలా డిన్నర్‌లు ఏర్పాటుచేశారు. బీచ్‌రోడ్డు సందర్శకులతో కిటకిటలాడింది. సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్, మద్దిలపాలెంలో దేవి హోమ్స్, ఎండాడలో వైశాఖి స్కైలైన్, పీఎం పాలెం ఎంవీవీ సిటీలోని గేటెడ్ కమ్యూనిటీల్లోను న్యూ ఇయర్ వేడుకలు భారీగా నిర్వహించారు. పిల్లలకు పోటీలు నిర్వహించి, యువజంటలతో డ్యాన్సలు చేయించారు. అపార్టుమెంట్లలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**కేకులు, బొకేలకు భలే డిమాండ్**

న్యూ ఇయర్ సందరరేగా నగరంలో వివిధ రకాల కేకులు, పూల బొకేలకు డిమాండ్ ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే కేకుల అమ్మకాలు 25 శాతం మేర పెరిగాయని బేకరీ యజమానులు తెలిపారు. కూల్ కేకులపై అధికశాతం మంది ఆసక్తి చూపారన్నారు. మొత్తంగా 100 నుంచి 150 టన్నుల కేకులను విక్రయించామన్నారు. దీంతో సుమారు రూ.7 కోట్ల వ్యాపారం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. ఇక పూల బొకేల ధరలు గత ఏడాదితో పోలిస్తే భారీగా పెరిగాయి. అయినప్పటికీ విక్రయాలు తగ్గలేదు. కనీసం పది శాతం మేర పెరిగాయి. సాధారణ బొకే రూ.500 నుంచి రూ.750 వరకు ధర పలకగా, కడియం నర్సరీ నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో రూపొందించిన బొకేలు రూ.1,500 నుంచి రూ.3 వేల వరకు విక్రయించారు. వీటితో పాటు డ్రైఫ్రూట్స్, ఫ్రూట్ బాస్కెట్స్, స్వీట్ బాక్సులకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. గిఫ్టుబాక్సుల రూపంలో విక్రయానికి సిద్ధం చేసిన వీటి ధరలు రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు పలికాయి.

# రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్‌ల పెంపు

## జాబితాలో కదిరి,తణుకు, కొవ్వూరు

**అమరావతి,డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. గడచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని హోదా పెంచారు. గ్రేడ్-1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్-1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాళ్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు



హైదరాబాద్**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 లక్ష్యసాధన దిశగా 2026లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని గుర్తు చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ, ప్రజలందరూ ఆనందంతో, ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహా రించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు.వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు

# గిరిజన మహిళలకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సర కానుక

.(మొదటి పేజీ తరువాయి)

గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో.. దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనాన్ని నిర్మాణం అనంతరం అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తారు. అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందరరేలో కురిడీ గ్రామంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ ఎనేమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ద ృష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గరిణేుల ఉసురు తీస్తోందని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు మాటిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు... సికిల్ సెల్ ఎనేమియా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో పలు సందరాేల్లో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు - నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని నిర?యించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నిర?యం ఉపశమనాన్ని ఇవ్వనుంది.

# ఏపీలో పింఛన్ల పండగ..

**శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత**

**నూతన సంవత్సరం సందరరేగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ**

**రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల**

**శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న**

**పింఛనుదారులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు**



ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల కోసం ప్రభుత్వం రూ.2,743 కోట్లు విడుదల చేసింది.

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నందిగం మండలం దీనబంధుపురంలో గతంలో పింఛన్లు నిలిచిపోయిన 9 మందికి కోర్టు ఆదేశాల మేరకు బకాయిలతో సహా పింఛన్లను పునరుద్ధరించారు. నిలిపివేసిన రోజు నుంచి ఇప్పటివరకూ లెక్కించిన మొత్తం రూ.18 లక్షలను మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ఆ 9 మంది లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబుమరోవైపు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమం తనకు ఎంతో సంత ృప్తిని ఇస్తుందని, కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు.

# గిగ్ వర్కర్ల సమ్మె విజయవంతం

**దిగొచ్చిన ఫుడ్ యాప్‌లు**

**డెలివరీ బాయ్స్‌కు ప్రోత్సాహకాలు పెంపు**

న్యూఢిల్లీ :**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**

గిగ్ వర్కర్స్ ఇచ్చిన సమ్మె పిలుపునకు ఫుడ్ యాప్ యాజమాన్యాలు దెబ్బకు దిగివచ్చాయి. డెలివరీ బాయ్స్ డిమాండ్‌లకు తలొగ్గి పలు ప్రోత్సాహకాలు అందించడానికి ముందుకు వచ్చాయి. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బెస్ట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్‌లు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీంతో ముందు జాగ్రత్తగా వ్యాపారం నష్టపోతామనే భయంతో ఫుడ్ యాప్‌లు పలు ప్రోత్సాహకాలను ప్రకటించాయి. ఈ ప్రభావంతో పలు చోట్ల సమ్మె మిశ్రమంగా జరిగింది. ఏడాది చివరి రోజు ఆటంకం కలగకూడదన్న ఉద్దేశ్యంతో ఫుడ్ డెలవరీ సంస్థలు స్విగ్గీ, జొమాటో, జెప్టో తదితర సంస్థలు పలు ప్రోత్సాహకాలను ప్రకటించాయి. డిసెంబర్ 31న సాయంత్రం ఆరు గంటల నుంచి 12 గంటల మధ్య పనిచేసే గిగ్‌వర్కర్లకు ఒక్కో ఆర్డర్‌కు రూ.120-రూ.150 చెల్లిస్తామని జొమాటో ప్రకటించింది.ఆర్డర్లను బట్టి ఒక్కొక్కరు సగటున రూ.3వేలు ఆర్జించవచ్చని పేర్కొంది. అదే విధంగా కాన్సిలేషన్లు, ఆర్డర్లు తీసుకోకపోవడం వంటి వాటిపై జరిమానాలు కూడా విధించబోమని హామీ ఇచ్చింది. జొమాటో తరహాలోనే స్విగ్గీ కూడా తన డెలివరీ బార్సుకు ఆఫర్స్‌ను ప్రకటించింది. పీక్ అవర్స్‌లో రూ.2వేల వరకు సంపాదించుకోవచ్చని పేర్కొంది. క్విక్ కామర్స్ వేదిక జెప్టో కూడా ప్రోత్సా హకాలు ప్రకటించింది. దేశ వ్యాప్తంగా డిసెంబర్ 25న గిగ్‌వర్కర్లు సమ్మె చేపట్టి ఫుడ్ యాప్‌లకు ఝలక్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో డెలివరీ యాప్స్‌పై తీవ్ర ప్రభావం పడ్డాయి. కొత్త సంవత్సరం ముందు రోజు భారీగా ఆర్డర్లు ఉండ టంతో మళ్లీ ప్రభావం పడొచ్చనే భయంతో ఆయా యాజమాన్యాలు గిగ్‌వర్కర్లకు ప్రోత్సాహకాలు పెంచి తాత్కాలికంగా బయటపడ్డాయని తెలుస్తోంది.

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు**

**రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు**

**రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నలు యూరియా**

**ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు**

**యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు**

**యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం**

**యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ**




హైదరాబాద్,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఘాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

# తెలుగు జాతి మొట్ట మొదటి స్వతంత్ర సమరయోధుడు ముత్తుకూరు గౌడప్ప

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**
తొలి తిరుగుబాటు: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కంటే సుమారు 45 సంవత్సరాల ముందే ఆయన బ్రిటిష్ వారిపై పోరాడారు.స్వగ్రామం: కర్నూలు జిల్లా దేవనకొండ మండలం లోని తెర్నేకల్లు గ్రామం.పోరాట కారణం: బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై విధించిన అధిక శిస్తును (పన్నులు) వ్యతిరేకిస్తూ ఆయన తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. వర్ధంతి సంవత్సరం ముత్తుకూరు గౌడప్పను 1801లో బ్రిటిష్ వారు ఉరితీశారు. ఈ పోరాటాన్ని 'తరిణెకంటి ముట్టడి' అని పిలుస్తారు.నేడు ముత్తుకూరు గౌడప్ప 224 వర్ధంతితరిణెకంటి ముట్టడి బ్రిటిష్ దౌర్జన్యానికి ఎదురొడ్డిన రైతు తిరుగుబాటు శిస్తు పెంపుకు నిరాకరణతో మొదలైన పోరాటం 15 రోజుల యుద్ధం గౌడప్ప వీరమరణం గ్రామం సర్వనాశనంరాయలసీమ చరిత్రలో బ్రిటిష్ పాలకుల దౌర్జన్యానికి ఎదురొడ్డి నిలిచిన రైతు ఉద్యమంగా 1801లో జరిగిన 'తెర్నేకల్లు ముట్టడి' నిలిచిపోయింది. పెంచిన శిస్తును తక్షణమే చెల్లించాలని ఆదేశిస్తూ తెర్నేకల్లు గ్రామ అధికారులను పిలిపించిన బ్రిటిష్ అధికారి థాకరే, ఆదోనికి వచ్చి శిస్తు కట్టితే వదిలేస్తానని, లేకపోతే గ్రామాన్ని పూర్తిగా నాశనం చేస్తానని హెచ్చరించాడు.అయితే గ్రామ అధికారులు శిస్తు కట్టబోమని తేల్చిచెప్పి, లోపలికి వెళ్లి కోట ద్వారాలు మూసివేసి యుద్ధానికి సిద్ధమయ్యారు. రైతు నాయకుడు



ముతుకూరి గౌడప్ప నేతృత్వంలో ప్రజలు బ్రిటిష్ దళాలకు ఎదురొడ్డారు.థాకరే 400 మంది సైనికులతో, ఫిరంగులుతుపాకులతో కోటపై దాడి చేయగా, గ్రామస్థులు వడిసెలు, విల్లంబులు, మరిగిన నీరు, నూనెలతో ఎదురుదాడి చేశారు. తూర్పు, పశ్చిమ ద్వారాల వద్ద సుమారు 15 రోజులపాటు ఉగ్రపోరాటం సాగింది. ఈ కాలంలో బ్రిటిష్ సేనలు కోటను స్వాధీనం చేసుకోలేకపోయాయి.చివరకు సంధి ప్రయత్నాలు చేసినా, పెంచిన శిస్తుపై గౌడప్ప వెనక్కి తగ్గకపోవడంతో అవి విఫలమయ్యాయి. గుత్తి నుంచి భారీ ఫిరంగులను తెప్పించిన బ్రిటిష్ సేనలు ఉత్తర ద్వారాన్ని ఛేదించాయి. ఫిరంగి గుళ్ల వర్షానికి ద్వారం బద్దలవ్వడంతో ఆంగ్ల సైన్యం కోటలోకి చొచ్చుకువచ్చి విచక్షణలేకుండా కాల్పులు జరిపింది.గౌడప్ప నాయకత్వంలో తెర్నేకల్లు వీరులు కత్తులు, బాణాలతో ఎదురుదాడి చేసినా తుపాకుల ముందు నిలువలేకపోయారు. ఈ పోరాటంలో 40 మందికిపైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం గౌడప్పతో పాటు రెడ్డి, కరణాలను బ్రిటిష్ సైన్యం బంధించి, ఊరి వాకిలి వద్ద ఉరి తీయించింది.మరణించిన గ్రామస్థుల శవాలను ఊరిబయట ఉన్న కుక్కల బావిలో పడేసి పూడ్చివేయించడంతో పాటు, గ్రామాన్ని పూర్తిగా తగలబెట్టి, కోట గోడలను ధ్వంసం చేసి తెర్నేకల్లును నామరూపాలు లేకుండా నాశనం చేశారు.ఈ విధంగా రాయలసీమలో బ్రిటిష్ పాలకులు అడుగుపెట్టిన మొదటి సంవత్సరంలోనే వారికి వ్యతిరేకంగా రైతులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన ముతుకూరి గౌడప్ప చివరికి వీరమరణం పొందాడు. ఈ చారిత్రక పోరాటం 'తరిణెకంటి ముట్టడి' గా చరిత్రలో నిలిచిపోయింది.ఆయన వీర మరణానికి ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రిక ఘన నివాళి అర్పిస్తుంది

# పదవ తరగతి విద్యే మంచి భవిష్యత్తుకు పునాది

### కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**పదవ తరగతి విద్యే విద్యార్థుల మంచి భవిష్యత్తుకు పునాది అని, ఈ దశలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం ఏ. గోకులపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, బోధన విధానాలు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని హెడ్‌మాస్టర్‌ను ఆదేశించారు. ముఖ్యంగా సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారిని మెరుగైన స్థాయికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, ఎలా చదవాలి, ఎలా మార్కులు పెంచుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. పబ్లిక్ పరీక్షలకు కేవలం 70 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని గుర్తు చేస్తూ, ఈ సమయంలో చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రోజూ నిర్వహించే యూనిట్ పరీక్షల్లో రాయలేని ప్రశ్నలను పదేపదే చదివి సాధన చేయాలని తెలిపారు. వివిధ సబ్జెక్టులలో సులభంగా ఎక్కువ మార్కులు సాధించేందుకు అవసరమైన చిట్కాలను కూడా వివరించారు. ప్రతి విద్యార్థి కనీసం 85 శాతం మార్కులు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.తదనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించిన కలెక్టర్, ఈరోజు మెనూ ప్రకారం భోజనం అందించారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు.అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి 18 నెలల పాలనలో రూ.50 వేల కోట్ల అభివృద్ధి, సంక్షేమం

### కర్నూలులో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ వెల్లడి

### సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో రూ.50 వేల కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ వెల్లడించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.గత ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించి, ఎన్‌డీఏ కూటమికి అధికారాన్ని అప్పగించారని పేర్కొన్నారు. ఈ 18 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక కీలక విజయాలను సాధించిందని వివరించారు.'తల్లికి వందనం' పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'అన్నదాత సుఖీభవ' పథకం కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం రూ.50,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు చెప్పారు.మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారని, పారిశ్రామిక రంగంలో లక్షల కోట్ల పెట్టుబడులు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు, ఉచిత పట్టాల పంపిణీ వంటి పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**చిప్పగిరి, డిసెంబర్, 31,( రిపబ్లిక్ న్యూస్) :**చిప్పగిరి నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నూతన సంవత్సర ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగింది, కేడీసీసీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, తెలుగుదేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం ప్రసాద్, ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వైకుంఠం వెంకటేశ్వర్లు, బోగేష్ స్వామి, జనార్దన్ స్వామి, బిజెపి నాయకుడు కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంగా అగ్రస్థానంలో ఎపి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కందుల

అమరావతి,డిసెంబర్31:
2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ఏడు ఎపిని అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ఈసందర్భంగా మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని.. వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యాలతో ప్రజాసేవకు సిద్ధమవ్వాలి

### ఎపిఎస్పీ ట్రైనీ కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**
చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి, మారుతున్న నేరాలకు అనుగుణంగా సాంకేతిక వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఎపిఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు సూచించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నూతనంగా ఎంపికై, శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి)కు విచ్చేసిన 205 మంది ఎపిఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లను బుధవారం ఉద్దేశించి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిటిసి ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు.శిక్షణ సమయంలో క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలనీ, సమన్వయం, మానవతా దృక్పథంతో ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా మాత్రమే ప్రజలకు న్యాయం చేయగలమన్నారు.శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్న జిల్లా ఎస్పీ, క్షేత్ర స్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేది కానిస్టేబుళ్లేనని తెలిపారు.ట్రైనీలకు 9 నెలల పాటు ఔట్‌డోర్, ఇండోర్ శిక్షణతో పాటు టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆయుధాల వినియోగంపై శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా శిక్షణలో మార్పులు తీసుకువచ్చిన పోలీసు ఉన్నతాధికారుల చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణలో నేర్చే ప్రతి అంశం వృత్తిపరంగా నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకేనని గ్రహించి, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా కర్నూలు అమీలియా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎపిఎస్పీ ట్రైనీ పోలీసులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ముందుజాగ్రత్త చర్యలుగా టిటి ఇంజెక్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) / డిటిసి ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి డీఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది మరియు అమీలియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

### విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ఏఐవైఎఫ్ నాయకులపై పెట్టిన రౌడీషీట్లను వెంటనే ఎత్తివేయాలి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**
విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీషీట్లు ఓపెన్ చేయడం దుర్మార్గమైన చర్య అని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండించారు.బుధవారం కర్నూలులోని సీఆర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. సోమన్న మాట్లాడుతూవిద్యార్థులకు, యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులను ఆధారంగా చేసుకొని విశాఖపట్నంలో ఐదుగురు విద్యార్థియువజన నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేయడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రెండేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజూ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు చేపట్టిన ఉద్యమాలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని, నేడు ఆ పాత కేసులనే తెరపైకి తెచ్చి రౌడీషీట్లు ఓపెన్ చేయడం



ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం మారితే ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులను తొలగిస్తామని, విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, కార్మికులకు అండగా ఉంటామని అనేక సభల్లో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని అణిచివేయాలనే ఉద్దేశంతో రౌడీషీట్లు, పీడీ యాక్టులు ప్రయోగిస్తూ హిట్లర్ పాలనను తలపించే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.విద్యార్థి సంఘాల నాయకులు హత్యలు, అత్యాచారాలు చేయలేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికే ఉద్యమాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాంటి నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు.విశాఖపట్నంలోని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై పెట్టిన రౌడీషీట్లను వెంటనే ఎత్తివేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, ఏఐఎస్ఎఫ్ కోశాధికారి వీరేష్, ఏఐవైఎఫ్ నాయకులు చంటి, ఏఐఎస్ఎఫ్ నాయకులు గోవిందరాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలనలో అద్భుత విజయాలు

## ఏడాదిన్నర పాలనలో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు ఎమ్మెల్సీ బీటీ. నాయుడు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్సీ బీటీ. నాయుడు తెలిపారు. 2025 సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వ సాధించిన విజయాలను ఆయన మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.సంక్షేమ పథకాల్లో 'సూపర్ సిక్స్' విప్లవంరాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందుతున్నాయని తెలిపారు.తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు పంపిణీ చేశారు.స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించగా, ఇప్పటి వరకు 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి.అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు అందించారు.దీపం2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందన్నారు.ఎన్టీఆర్ భరోసాతో సామాజిక భద్రతకు భరోసాపెన్షన్ల పంపిణీలో కొత్త చరిత్ర సృష్టించామని పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం



కింద నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేస్తూ ఇప్పటి వరకు రూ.50,000 కోట్లకు పైగా పంపిణీ చేశామని తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, గీత కార్మికులు, మైనారిటీల సంక్షేమానికి భారీ నిధులు కేటాయించామని చెప్పారు. పురోహితులు, పాస్టర్లు, ఇమామ్ల గౌరవ వేతనాలు పెంచి వారి గౌరవాన్ని కాపాడామని అన్నారు.విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో ముందడుగునిరుద్యోగ యువత కల నెరవేరేలామెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ పూర్తయ్యిందని తెలిపారు.సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 16.13 లక్షల ఉద్యోగాల సృష్టికి బాటలు వేశామని చెప్పారు. విశాఖ ఐటీ హబ్, గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, టీసీఎస్ కార్యకలాపాలతో రాష్ట్ర ఐటీ రంగం కొత్త దిశలో సాగుతోందన్నారు.మౌలిక సదుపాయాలు పారదర్శక పాలనపల్లె పండుగ ద్వారా 4,000 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం13,326 గ్రామ సభల నిర్వహణతో పారదర్శక పాలనపోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనుల్లో వేగంహంద్రీనీవా విస్తరణ ద్వారా రాయలసీమకు సాగునీరుస్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా 84 లక్షల టన్నుల చెత్త తొలగింపుగంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్ర లక్ష్యంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, రైల్వే జోన్ పనులు, జాతీయ రహదారి ప్రాజెక్టులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకు జిల్లాల సంఖ్యను 26 నుంచి 28కి పెంచాలని నిర్ణయించామని చెప్పారు.డబుల్ డిజిట్ వృద్ధిరేటు (11.28%)తో ఆంధ్రప్రదేశ్ రాబోయే రోజుల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ బీటీ. నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కోడుమూరు టిడిపి 248 బూత్ కన్వీనర్ బిపి ఆదిలక్ష్మిఉత్తమ కార్యకర్త అవార్డు







**కోడుమూరు ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం,కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉత్తమ బిపి ఆదిలక్ష్మి ఎంపిక కావడం జరిగినది, ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతులమీదుగా జ్ఞాపకను బిపి ఆదిలక్ష్మి భర్త కోడుమూరు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బిపి ఎల్లప్ప నాయుడు అందుకోవడం జరిగినది, ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కేడీసీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సహాయ సహకారాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు కోడుమూరు పట్టణం 248 బూతు ప్రజల సహాయ సహకారాలతో ఈ అవార్డు కు ఎంపికైనందు నా బిపి ఆదిలక్ష్మి కి శుభాభినందనలు,తెలియజేస్తున్నాం కోడుమూరు పట్టణ ప్రజలకు బిపి ఆదిలక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

### రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మున్సిపాల్ కమిషనర్ జబ్బర్ మియా







**గుత్తి డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ఎన్. టి.ఆర్ భరోసా పింఛను పంపిణీలో భాగంగా ఒక రోజు ముందు అనగా పింఛను పంపిణీ చేసిన మునిసిపాలిటీ పరిధిలో 10వ వార్డు లో కార్మిక సంక్షేమశాఖ బోర్డు ఛైర్మెన్ వెంకటశివుడు యాదవ్ మరియు మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా చేతుల మీదుగా పింఛను పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ పింఛను పంపిణీ శుభ సంధర్భంగా కొత్త సంవత్సరం శుభాకాంక్షలను పురస్కరించుకుని 10వ వార్డు యందు సచివాలయ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలను పించనుదారుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని పించనుదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తం పింఛన్లు 6057 కు గాను 5694 పింఛన్లను 94% పంపిణీ చేసి జిల్లా స్థాయిలో మెరుగైన ప్రోగ్రెస్ సాధించామని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. ఈ రోజు సాధ్యమైనంత వరకు 100% పింఛను పంపిణీ పూర్తి చేయుటకు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. పింఛనుదారులు ఎవరైనా ఈరోజు సమయంలో పింఛను అందక మరియు వ్యక్తిగత కారణాల వలన దూర ప్రాంతాల యందు అందుబాటు లేఖ ఉంటే వెళ్లి వచ్చే వారు పింఛను అందకపోతే రెండవ తారీఖు నాడు సచివాలయ సిబ్బంది తమ ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, టిడిపి యస్.సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ గోపాల్,టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, బిజెపి జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, గుత్తి టౌన్ బిజెపి నాయకులు బాలకృష్ణ, వి.ఆర్.ఓ నాగరాజు, డి.పి.ఓ నరేష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. గుత్తి మునిసిపాలిటీ పింఛను దారులందరికి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా పింఛను పంపిణీ కార్యక్రమం ద్వారా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

# పంచలింగాల గ్రామంలో తెలుగుదేశం పార్టీఉత్తమ కార్యకర్తలు అవారు






**కోడుమూరు ప్రతినిధి, డిసెంబర్ 31,( రిపబ్లిక్ న్యూస్)** కోడుమూరు నియోజకవర్గంలో పంచలింగాల గ్రామంలో ఉత్తమ అవార్డు బుధవారం ఉదయం ముప్పసానబాబు మోహన్ యాదవ్ కి,తెలుగుదేశం పార్టీలో అనేక సేవలందిస్తూ మీరు ఇద్దరు శ్రమిస్తూ అందరికీ ప్రతి తెలుగుదేశం కార్యకర్తలు అందరికీ అడుగడుగునా అందరితోనూ కలిసిమెలిసి తిరుగుతూ కార్యకర్తలు అంటే ఇలా ఉండాలి అని బొగ్గుల దస్తగిరి ఎమ్మెల్యే శాసనసభ్యులు కోడుమూరు వాళ్లిద్దరిని గ్రహించి వారిద్దరికీ అవార్డు ఇవ్వడం జరిగింది, ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ కృష్ణ యాదవ్,ఎమ్మార్పీఎస్ సుధాకర్, సిద్దయ్య, ఎర్రన్న, రాజేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అవార్డు తీసుకున్న ఇద్దరు పంచలింగాల గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# జనవరి 3న కోడుమూరుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

### ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)** ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రానికి విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో జరిగే సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.బుధవారం కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 3న కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పాల్గొంటారని తెలిపారు. సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి లెవెలింగ్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే తాగునీటి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు, సౌండ్ సిస్టం, వాహనాల పార్కింగ్ వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని తెలిపారు. సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రైతులకు అందించనున్న ఉల్లి పంట నష్ట పరిహారం పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమ నిర్వహణలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం విద్య శాఖల పిర్యాదులకు స్పెషల్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

## -24 గంటల సేవలు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)** ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి గృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే వినతులు, పిర్యాదుల పరిష్కారం కోసం సర్వే & ల్యాండ్ రికార్డుల కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన నూతన స్పెషల్ కంట్రోల్ రూమ్ (కంప్లైంట్ సెల్) ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలలో అమలవుతున్న పథకాలపై ప్రజల వినతులు, పిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరించేలా కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నిధులు అవసరమైన అంశాలపై ప్రభుత్వం కు పంపేందుకు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.స్పెషల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ద్వారా ఇప్పటి వరకు వచ్చిన 109 కాల్స్‌లో 99 సమస్యలు పరిష్కారం అయ్యాయని కలెక్టర్ తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల హాజరును వీడియో కాల్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే పత్రికలలో వివిధ శాఖలపై వచ్చిన వార్తలపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి వెంకట నారాయణమ్మ, సెట్‌కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండవ విడత ప్రతిష్టాత్మకం గా " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం...

**నంద్యాల క్రైం, డిసెంబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో 662 సెల్ ఫోన్ లను రికవరీ చేసి భాదితులకు అంధచేయడం జరిగినది. వాటి విలువ సుమారుగా రూ.1,22,47,500/- ఉంటుంది. నంద్యాల జిల్లాలో ఈ సంవత్సరంలో మొత్తం 1170 మొబైల్ లను రికవరీ చేయడం జరిగినది మొత్తం వాటి విలువ రూ2,06,29,000 /- , మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆద్వర్యంలో మొబైల్ రికవరీచేయడం జరిగింది. ఈ మొబైల్ లను వివిద రాష్ట్రలనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి 662 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి బాదితులకు అప్పగించడమైనది.వీటి విలువ సుమారు 1,22,47,500/-రూపాయలు ఉంది. జిల్లాలోనే అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ




చేసిన 662 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ, వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం, బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగినది. మొబైల్ ఫోన్ లతో పాటు ప్రజల ఆస్తిని కాపాడాల్సిన భాద్యత పోలీసులపై ఉంటుందని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టుకున్నా వ్యక్తి మిస్సింగ్ మొబైల్స్ కి సంబందిచిన వివరాలు సిఈఐఆర్ ప్రభుత్వ పోర్టల్ నందు నమోదు చేసి కంప్లయింట్ చెయ్యవలెను లేదా ఈ మొబైల్ నెంబర్ కు 9121101107 వాట్సాప్ ద్వార హాయ్ అని మెసేజ్ చేయాలి. మీకు ఒక సిఈఐఆర్ అనే పోర్టల్ కి సంబందించిన ఒక లింక్ వస్తుంది. ఆ లింక్ ని క్లిక్ చేసి మీ వివరాలను నమోదు చేసిన యెడల పోలీస్ వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పైన కనపరిచిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో కృషిచేసిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గౌతమిని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలి

## నూతన లక్ష్యాలకు కొత్త ఏడాది ప్రేరణ కావాలి

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంత



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు.. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. 2026లో ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని.. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త ఏడాది ప్రేరణ ఇవ్వాలని ఆకాంక్షించారు. అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని, ఆ దిశగా అందరూ నవ వసంతానికి స్వాగతం పలకాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో శాంతి, శ్రేయస్సు, ఉల్లాసంతో గడపాలని కోరారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మానం






**అనంతపురం వైద్యం, డిసెంబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో హెచ్ ఈ ఈ ఓ గా పనిచేస్తున్న ఎం.త్యాగరాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ త్యాగరాజు వైద్య ఆరోగ్యశాఖ లో గత 43 సంవత్సరాలుగా సుదీర్ఘంగా వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందని పనిచేసిన ప్రతి చోట అంకితభావంతో,క్రమశిక్షణతో పని చేసి అధికారులతో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన యొక్క శేష జీవితం ఆరోగ్యంగా ఉండేలా దేవుడు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారి చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీవీ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విష్ణుమూర్తి కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు,డెప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ ఎన్జీవో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, సి హెచ్ ఓఅండ్ ఎంపీహెచ్ఈ ఓ అసోసియేషన్ మోహన్ బాబు,లక్ష్మన్న కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే మిన్నగా ఉండాలని ఆశిస్తూ..

## -రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైకుంఠం



**అనంతపురం రాంనగర్, డిసెంబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):**నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అడ్వాన్స్ న్యూ ఇయర్ కేక్ ని కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ప్రజలందరికీ గతం కంటే మిన్నగా సుఖ సంతోషాలతో నూతన సంవత్సరంలో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా అనంతపురం నగర ప్రజలు 2025 సంవత్సరం కంటే మిన్నగా 2026 సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవర్ల మురళి, నటేష్ చౌదరి, నెట్ కాన్ చంద్ర, దాసరి శ్రీధర్, కమ్మూరు నాగరాజు, బంగి నాగ ,ఎస్సీ సెల్ వెంకటేష్,శేఖర్ నాయుడు,సిరిశాల రాంబాబు, అడ్వకేట్ నాగన్న, సురేంద్ర, వడ్డే మురళి, జె యం భాష, చలం, పరంధామ,జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల కోసం కొత్త సభ్యులు ముందుకు రావాలి

## జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ పిలుపు -యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ పై సమావేశం




**అనంతపురం ప్రతినిధి,డిసెంబర్ 31,( రిపబ్లిక్ న్యూస్)** :అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ, సభ్యత్వ నమోదు పై యూత్ కాంగ్రెస్ నాయకులతో బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసిసి జిల్లా అధ్యక్షుడు వై. మధు సూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ హాజరయ్యారు.ఎన్నికల నియమావళిపై చర్చఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికలు డిసెంబర్ 28, 2025న విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. దీనికి కొనసాగింపుగా, ఎన్నికల కమిషనర్ మురుగన్ మునిరత్నం, పీఆర్ఓ దుర్రై, జోనల్ రిటర్నింగ్ అధికారి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వారికి కేటాయించిన జోన్‌లు, జిల్లాలకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో రాష్ట్ర ఐవైసీ ఎన్నికల ప్రక్రియ, విధానాలు, నిబంధనలు, నిర్మాణాలు, సభ్యత్వ నమోదు, నామినేషన్లు, యాప్ డౌన్‌లోడ్, వివరాలు, రుసుములు, పూర్తి ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై చర్చించడానికి అనంతపురంలో ఒక సమావేశాన్ని నిర్వహించడమైనది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర నామినేషన్ల కోసం కొత్త ఆశావహులు, సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పార్టీ పూర్వ వైభవం కోసం కలసి కట్టుగా కృషి చేస్తాం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియల కింద ఐవైసీ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం వుంటుంది సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం అందరూ కలసి కట్టుగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి (కేకేసి) &డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి & యం.యం.డి.ఇమామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కిషోర్ రెడ్డి, నాయకులు గాజుల్ వాసు, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాకీర్ హుస్సేన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు శర్మాస్ వలి, తాడిపత్రి నజీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు అనిల్, సొహైబ్, మన్సూర్, రాము, జోసెఫ్, హాజీ బషీర్ అహ్మద్, భాష తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ శాంతి ప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు







**గుత్తి డిసెంబర్ 31 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని శాంతి ప్రియ హాస్పిటల్లో బుధవారం వైసీపీ జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ శాంతి ప్రియ, మరియు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకులు మంజునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వైసిపి నాయకులు పలికారు అనంతరం హాస్పిటల్ ఆవరణంలో కేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండాలని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మరోసారి మనమంతా కలిసికట్టుగా పనిచేసే జగన్ను మరోసారి సీఎం చేసుకుందామని వారు పేర్కొన్నారు. డాక్టర్ శాంతి ప్రియ మాట్లాడుతూ.. మొదటిసారి హాస్పిటల్ లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ముందుగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, వైసిపి మాజీ పట్టణ, మండల కన్వీనర్లు హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి, ఎంపీపీ విశాలాక్షి. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరుబీ, వైసీపీ జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్. వైసీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మరియు గుత్తి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి. వైసీపీ పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సీవీ రంగారెడ్డి, వైసీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్, మాజీ జడ్పిటిస్ ప్రవీణ్ కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లయ్య యాదవ్, వైసీపీ జిల్లా సీనియర్ నాయకులు కోనా మురళీధర్ రెడ్డి, బేడల వెంకట రాముడు, సుభాష్ రెడ్డి, వైసిపి జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీ తోట శ్రీదేవి,వైసిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధా యాదవ్, వైసిపి జిల్లా మహిళ నాయకురాలు కౌన్సిలర్లు నరదరాజులు, నజీర్, రమణ, వాల్మీకి శివ, నరేష్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు వైసి బాబు, వైసీపీ మండల ఉపాధ్యక్షులు నేమతాబాద్ రఘునాథ్ రెడ్డి, వైసిపి టౌన్ ఉపాధ్యక్షుడు రంగస్వామి, మున్సిపల్ వైసిపి వింగ్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ, వైసిపి మున్సిపల్ వింగ్ ఉపాధ్యక్షులు అరుణ్, వైసిసి ముస్లిం మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ఖురేషి అన్వర్, మున్సిపాలిటీ వైసిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కటిక మున్వర్, వైసిపి టౌన్ సెక్రెటరీ బ్రహ్మేంద్ర కుమార్. వైసీపీ మహిళా పట్టణ అధ్యక్షురాలు హేమలత రెడ్డి, వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు వైఎండి ఫయాజ్, డిష్ అన్సర్, వైసిపి నాయకులు ఎర్రగుడి విశ్వనాథ్ రెడ్డి, పగడాల శ్రీనివాసులు, వెల్లింగ్ రవూఫ్, అప్పేచెర్ల దస్తగిరి, సునీల్, రాము, మధుసూదన్ రెడ్డి, అరటికాయల చంద్ర, జీవు రమణ. పూల మొహమ్మద్, మెస్త్రి అన్వర్, అబ్దుల్, రమేష్ రెడ్డి, సూర్ నాయక్. లాలు, రమేష్ రెడ్డి, బేతాపల్లి వెంకటేష్ రెడ్డి, బ్రాహ్మణపల్లి సంజీవరెడ్డి, కొత్తపేట రాము యాదవ్, రమేష్ రెడ్డి, బేతపల్లి కంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఊటకల్లు సుధాకర్. బేతాపల్లి నాగరాజు, అంజీ. ప్రతాప్, వైసిపి యువ నాయకులు రాము ప్రసాద్ యాదవ్. నాగేంద్ర, లాలూ, పూల మొహమ్మద్, గోపీనాథ్ రెడ్డి, కోట వెంకటేష్ టీ. కొత్తపల్లి చంద్ర. దెన్నాజీ. గుత్తి ఆర్ఎస్ ఆచారి, బసినేపల్లి శేఖర్. మ రియు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో ఏపీ అడుగులు

## సంక్షేమం, అభివృద్ధి అమలుతో ప్రజలకు చంద్రబాబు సుపరిపాలన

### మహిళల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు పెద్దపీట

### మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






**శ్రీ సత్య సాయి ప్రతినిధి, డిసెంబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వంలో సంక్షేమం ,అభివృద్ధి పథకాలు అమలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి ఆరామంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి న 18 మాసాలలో సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజలకు ఒక సుపరిపాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడ ఇంత పెద్ద ఎత్తున అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఏది లేదని కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 34,998 మంది పేదలకు నెలకు రూ. 18 కోట్లు పైగా ఏడాదికి రూ.184 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక పుట్టపర్తి నియోజకవర్గంలోనే పంపిణీ చేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. రాష్ట్రంలో రూ. 2700 కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీకి ఖర్చు చేస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల మంది విద్యార్థులకు వారి తల్లి ఖాతాల్లో రూ.10 వేల కోట్లకు పైగా డబ్బులు జమ చేస్తుందని వెల్లడించారు అంతేకాకుండా ఆగస్టు 15న ఏపీలో శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా 3.25 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్తోందని తెలిపారు. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తూ ఏడాదికి ఒకొక్క మహిళకు రూ.3600 లబ్ది చేకూరుతోందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.64 కోట్లకు పైగా రైతులకు వారి ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రముఖ కంపెనీలు గూగుల్ ,రిలయన్స్, కాంగ్నిజెంట్ రేమండ్స్ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఏపీ పెట్టుబడుల హబ్ గా మారిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఏపీలో వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిప్పు స్పింకర్లు డ్రోన్లు సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని లభించే పంటల సాగు వైపు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా మహిళల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు మహిళా ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు తెలిపారు. ఇంట్లో మహిళ బాగుంటే ఆ ఇల్లు కూడా బాగుంటుందనే మన పెద్దలు చెప్పిన మేరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేసి వారికి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతానని 2026 నూతన సంవత్సరం నుంచే అభివృద్ధికి నాంది పలకాలని అందుకు ప్రజల భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పుట్టపర్తి కొత్తచెరువు, బుక్క పట్నం మండలానికి చెందిన 250 మంది మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డి.ఎస్.ఓ. వంశీకృష్ణారెడ్డి , గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ చేతుల మీదుగా ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

### 2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

**నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

2026 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పుట్టపర్తి ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర సందర్భంగా కేకును కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తహసిల్దార్ కళ్యాణ్,సత్యసాయి జిల్లా ఎల్పీజీ గ్యాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ , వెంగళమ్మ చెరువు సహకార సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి , మున్సిపల్ ఏఈ దేవి మెప్మా అధ్యక్షురాలు పద్మావతి ,టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,పుల్లప్ప, బేకరీ నాయుడు, మంజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అవుకు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి పరిచిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**అవుకు డిసెంబర్ 31 రిపబ్లిక్ (న్యూస్)**

నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో ఏర్పాటు చేసిన 30 పడగల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివృద్ధి పరిచారని అవుకు మండలం క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ నాయక్ బుధవారం అన్నారు.బుధవారం అవుకు పట్టణంలోని సి.హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రి నందు థ్యాంక్యూ మినిస్టర్ కార్యక్రమం ను అవుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, సభ్యులుమరియు అవుకు మండల క్లస్టర్ ఇంచార్జి అరుణ్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ నాయక్ మాట్లాడుతూఅవుకు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కనీస వసతులకు నోచుకోలేక అరకొర వసతులతో, సిబ్బంది నిత్యం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నటువంటి ఆసుపత్రి ని, గత సంవత్సరం మంత్రి హోదాలో బిసి జనార్ధన్ రెడ్డి మొదటిసారిగా పర్యవేక్షించడం జరిగింది. నిత్యం అవుకు మరియు కొలిమిగుండ్ల మండలాల ప్రజలు అవుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే చికిత్స తీసుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో మంత్రి ఆలోచించి ఆసుపత్రిలో ఉన్నటువంటి వసతులు మరియు సిబ్బంది మొదలగు అన్ని విషయాలు స్థానిక నాయకులు టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ద్వారా తెలుసుకోవడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రి లో పరికరాలు లేని కొరతను గమనించిన మంత్రి తక్షణమే 25 లక్షల రూపాయల సొంత నిధులతో ఆసుపత్రికి డెంటల్ ఎక్రే మరియు రోగులకు ఉపయోగపడే పరికరాలను ఫిబ్రవరి నెలలో ఇప్పించడం జరిగింది.అలాగే గత నెలలో ప్రభుత్వం ద్వారా మరో 26 లక్షల రూపాయలతో ఎక్రే మరియు కంప్యూటర్లు మొదలగు సామాగ్రిని మరొకసారి ఇప్పించడం జరిగింది. నేడు మంత్రి సహాయ సహకారాల ద్వారా అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి సుమారుగా 51 లక్షల రూపాయల నిధులతో వచ్చినటువంటి పరికరాలతో అవుకు మరియు కొలిమిగుండ్ల మండలాల ప్రజలకు సరైన వైద్యం జరగడంతో పాటు వైద్యులు కూడా చాలా చక్కగా చూస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు . ప్రభుత్వ ఆసుపత్రి కి ఇంత చేసిన మంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆసుపత్రి ఆవరణం లో థ్యాంక్యూ మినిస్టర్ అలాగే ఆసుపత్రి నందు ఉన్న పరికరాల జాబితా బోర్డును ఏర్పాటు చేసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.అభినయ్ చేతుల మీదగా కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్ మరియు పండ్లు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మరియు తెలుగు కిట్టు,కుళాయి,పాశం వెంకటేశ్వర్లు, చాకలి కిట్టు,హరి,రాము, తిమ్మయ్య, శేఖర్,క్రిష్ణ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## బైరాపురం గ్రామంలోఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### టిడిపి మండల అధ్యక్షులు నాగిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం రోజునపాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సూచనల మేరకు ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా-పెన్షన్ పేదలకు పంపిణీ కార్యక్రమంలో టిడిపి ఓర్వకల్లు మండలం అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి మాట్లాడుతూ,ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్దిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. కొత్త ఏడాది మీకు మంచి జరగాలని కోరుకుంటూ.ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నాం. మీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టాం. డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేశాం. 1వ తేదీన పింఛను ఇవ్వాల్సి ఉన్నా కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే 31వ తేదీనే మీ ఇళ్ల వద్ద పింఛన్ పంచే ఏర్పాటు చేశాం. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ మాకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఓర్వకల్లు మండలం అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గంజాయి నాగముని , రాంభూపాల్ రెడ్డి , వెంకటాద్రి , ఆదిరెడ్డి, రవి, గొల్ల కృష్ణ మరియు కూటమి నాయకులు తెలుగుదేశం గ్రామ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## గార్గేయపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం రోజున, కోడుమూరు నియోజకవర్గం లోని గార్గేయపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పంచడం జరిగింది, పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం మాకు ఒకరోజు ముందుగా ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని వారు మాట్లాడారు, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ప్రతినెల ఒకటో తారీఖున ఇస్తున్నారు ఒకవేళ ఆదివారం ఉందంటే శనివారం రోజు ఇస్తారు ఇప్పుడు కూడా జనవరి ఫస్ట్ సందర్భంగా ఒకరోజు ముందుగానే మాకు పెన్షన్ఇవ్వడం జరిగింది

# కిడ్నీ వ్యాధి బాధితులకు సన్ రే భరోసా

### అరుదైన వ్యాధితో బాధపడుతున్న రోగికి కిడ్నీ మార్పిడిచికిత్సను విజయవంతం చేసిన సన్ రే ఆసుపత్రి వైద్యులు




**అనంతపురం రాంనగర్, డిసెంబర్ 31, (రిపబ్లిక్ న్యూస్):**

ఈ నెల 20వ తేదీన కిడ్నీ వ్యాధి బాధితులకు సన్ రే ఆసుపత్రి యాజమాన్యం,వైద్యులు భరోసా కల్పించారు. అందులో భాగంగాఅమైలాయిడోసిస్ వంటి అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతున్న రోగికి కిడ్నీ మార్పిడి విజయవంతమైందని అనంతపురం సన్‌రే ఆసుపత్రి యాజమాన్యం డా. రోహిత్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి సవాలుతో కూడుకొన్నదిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమైలాయిడోసిస్ తో బాధపడుతున్న రమేష్ (35) అనే రోగికి విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతం చేశామని ఆశాభావం వ్యక్తపరిచారు. బుధవారం సన్‌రే ఆసుపత్రిలో ఒక అత్యంత అరుదైన వ్యాధి రోగికి ఈ చికిత్సను అందించామన్నారు. ఈ శస్త్రచికిత్సకు రోగి తల్లి నరసమ్మ (52) కిడ్నీ దానం చేశారన్నారు. అమైలాయి డోసిస్ అనేది శరీరంలో అసాధారణ ప్రోటీన్ చేరిక వల్ల కిడ్నీలు సహా అనేక ముఖ్యమైన అవయవాలు దెబ్బతినే అత్యంత అరుదైన, క్లిష్టమైన వ్యాధి అని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి చేయడం వైద్యపరంగా అత్యంత సవాలుతో కూడుకొన్నదని వైద్యులు సూచించారు.సాధారణంగా ఈ తరహా సంక్లిష్ట శస్త్రచికిత్సలు పెద్ద పెద్ద నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకే పరిమితమవుతాయన్నారు. అయితే ఒక స్టాండ్‌అలోన్ ఆసుపత్రిగా ఉన్న అనంతపురంలోని సన్‌రే ఆసుపత్రిలో డా. సురేంద్ర బాబు (కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్) వారి అనుభవజ్ఞులైన వైద్య బృందం ఈ క్లిష్టమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడం విశేషమన్నారు.శస్త్రచికిత్స అనంతరం రోగిలో వెంటనే కిడ్నీ పని చేయడం ప్రారంభమైందని వైద్యులు తమ ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రస్తుతం రోగి, కిడ్నీ దాత ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంతో చికిత్స పూర్తిచేసుకుని డిశ్చార్జ్ అయ్యారన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండి, నిరంతరంగా మెరుగుదల దిశగా కొనసాగుతోందన్నారు.గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు, క్లిష్టమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు అందించవచ్చనే విషయానికి ఈ కేసు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ అరుదైన వైద్య విజయానికి సహకరించిన నర్సింగ్ టీమ్, అనస్థీషియా టీమ్, టెక్నీషియన్లు, మొత్తం సన్‌రే ఆసుపత్రి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగేఈ చికిత్స ప్రయాణంలో మాపై సంపూర్ణ విశ్వాసం ఉంచిన రోగి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కర్నూలు ఎంపీని కలిసిన జిల్లా నూతన అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్



**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారంకర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును జిల్లా టీడీపీ నూతన అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల పై వారు చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, టీడీపీ బీసీ సెల్ నాయకులు సత్రం రామకృష్ణలు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా ప్రజలకు, అధికారులకు ఎం.పి బస్తిపాటి నాగరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు పూల దండలు, బొకేలు, శాలువాలకు బదులగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తీసుకురావాలని ఎం.పి కోరారు

## శకునాల వీఆర్వో రిటర్మెంట్ అయినా వెంకట్రావు కి సన్మానం



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 31, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం రోజున ఓర్వకల్లు మండలం శకునాల,గ్రామంలో వీఆర్వో గా విధులు నిర్వర్తిస్తున్న వెంకట్రావు రిటైర్మెంట్ అయినా సందర్భంలో ఓర్వకల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో సన్మానించారు, టీడీపీ మండల కన్వీనర్ నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ కనపడగల సుధాకర్ అయ్య, గుట్టపాడు శ్రీరాములు, చైర్మన్ డైరెక్టర్ బ్రాహ్మణపల్లి రాజశేఖర్ చౌదరి, శకునాల టిడిపి నాయకులు పాల్గొని విజయవంతం చేశారు

## న్యూ ఇయర్ వేడుకలకు వైయస్సార్ పార్లమెంటరీ సభ సిద్ధం






**ఎమ్మిగనూర్, డిసెంబర్, 31,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో నేడు జరగబోవు న్యూ ఇయర్ వేడుకలకు నియోజకవర్గంలోని ఆయా గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాల నుండి అనేక గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎంపీ బుట్టా రేణుకకు శుభాకాంక్షలు తెలపడానికి తండోపతండాలుగా వస్తున్నారని సమాచారం మేరకు వచ్చేటటువంటి కార్యకర్తలకు ఎటువంటి లోటు కనిపించకూడదని ఉద్దేశంతో భోజన సదుపాయంతో పాటు, కార్యకర్తలకు ఎటువంటి లోటు కనిపించకూడదని వేడుకలనుఅంగరంగ వైభవంగా ఉండాలని పార్టీ శ్రేణులు వైయస్సార్ పార్లమెంటరీ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కడివెల్ల ఉరుకుంద గౌడ్, తిమ్మాపురం మండల ఎగ్జిక్యూటివ్ నాయకులు బజారి, పార్లపల్లి దస్తగిరి, కోటేకలు వీరేష్, పాపన్న, శోగనూరు ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు

### :సిఐ శ్రీనివాసులు



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 31(,రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరు పట్టణంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలు పోలీసుల ఆంక్షలు పాటించాలని సిఐ శ్రీనివాసులు కోరారు. 31వ తేదీ రాత్రి జాతీయ రహదారులు, పబ్లిక్ స్థలాలలో వేడుకలు, కేక్ కటింగ్, టపాసులు కాల్చడం నిషేధమని తెలిపారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, బార్లను నిర్ణీత సమయంలో మూసివేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనం నడపడం, నిర్లక్ష్యంగా నడపడం, నంబర్ ప్లేట్, సైలెన్సర్ లేకుండా, మార్పు చేసిన సైలెన్సర్, అధిక శబ్దం చేసే హారన్లు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్లపై విన్యాసాలు చేయడం, లైసెన్స్, బీమా, పత్రాలు లేకుండా వాహనం దొరికితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఈ-ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి

## మొదటిసారి రైల్వే కోడూరు సందర్శించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరరావు.






**ఓబులవారిపల్లి డిసెంబర్ 31 రిపబ్లిక్ న్యూస్.** జిల్లా పునర్విభజన అనంతరం పరిపాలన వ్యవస్థ మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లాలో కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గం, కోడూరు తహసీల్దారు కార్యాలయాన్ని ఎంఎల్ఏ అరవ శ్రీధర్ తో కలిసి కలెక్టర్ సందర్శించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మీడియాతో రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల ఆకాంక్ష మేరకు అన్నమయ్య జిల్లా నుంచి రైల్వే కోడూరుని తిరుపతి జిల్లాలో కలపడంతో రైల్వే కోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు కమిటీ వేసి ఆ కమిటీ ప్రకారమే మన రైల్వే కోడూరుని తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా మొట్టమొదటిసారిగా బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఇక్కడికి వచ్చారన్నారు. రైల్వే కోడూరులో డెవలప్మెంట్ చేయవలసిన అంశాలను జిల్లా కలెక్టర్ తో చర్చించిరైల్వే కోడూరుని డెవలప్మెంట్ దిశగా తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంతకు మన రైల్వే కోడూరుని చేర్చి నందుకు సీఎం, డిప్యూటీ సీఎం లకు కృతజ్ఞతలు తెలిపారు,జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను పూర్తి చేసి బుధవారం నుంచి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందని ఈ మేరకు నిన్న రాత్రి ప్రభుత్వం గెజెట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగానే ఈ నియోజక వర్గంలో సుమారుగా ఉన్న 76 సచివాలయాలలో ఉన్న అధికారులకు , ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు జిల్లా పేరును తిరుపతిగా మార్చాలని అలాగే ఈ మండలాలు తిరుపతి డివిజన్ క్రిందకు వస్తాయని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పరిపాలన పరంగా వీటికి సంబంధించిన రికార్డులను తిరుపతి జిల్లాలోని సంబంధి శాఖల అధికారులకు అప్పగించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ రోజు నుంచే పూర్తిగా మొత్తం యంత్రాంగం కూడా రైల్వే కోడూరుకు సంబంధించి పనులు స్టార్ట్ చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఈ ఐదు మండలాలు కూడా తిరుపతి జిల్లాకు రావటం,అదేవిధంగా ఎమ్మెల్యే చెప్పినట్టు ఎన్నో సంవత్సరాల ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ నియోజకవర్గం అంతా తిరుపతి జిల్లాకు రావడం ప్రజలందరూ కూడా ఇక్కడ చాలా సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. నూతనంగా ఈ మండలాలు తిరుపతిలో కలవడంతో పరిపాలన పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడి శాసన సభ్యులతో,అధికారులతో ,ప్రజాప్రతినిధులతో సమన్వయ పరుచుకుంటూ సమస్యలు లేకుండా ఉండేందుకు అధికారులకు సూచించామన్నారు.అలాగే నియోజకవర్గంలోనీ సమస్యలపై శాసన సభ్యులతో చర్చించడం జరిగిందని, ఇక్కడ ఉన్నటువంటి వ్యవసాయ సమస్యలు, ఇతర సమస్యలు చేయలవలసిన అభివృద్ధి పనులపై తెలుసుకోవడం జరిగిందన్నారు.రేణుగుంట కడప నేషనల్ హైవే కు సంబంధించి ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చిందని వచ్చే రెండు మూడు నెలల్లోనే ఆ పనులు కూడా స్టార్ట్ చేసుకోబోతున్నామన్నారు. ఈ పనులు పూర్తయితే తిరుపతి జిల్లాకి ఇంకా ట్రావెల్ టైం కూడా తగ్గబోతుందన్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే సుమారుగా 38% ఫారెస్ట్ కవరై ఉందని ఈ నియోజకవర్గం చేరటంతోటి తిరుపతి జిల్లా ఫారెస్ట్ కవర్ సుమారుగా 40% దాటుతుందని దీనితో రాష్ట్రంలో స్టేట్ రెండవ హైయెస్ట్ ఫారెస్ట్ కవర్ జిల్లాగా ఉంటుందన్నారు. కానీ దానితో పాటు వచ్చే సమస్యలు కూడా మనకు ఉన్నాయనీ వాటన్నిటినీ కూడా మనము అతి త్వరలోనే పరిష్కారం చేసుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రైల్వే కోడూరు లో వెనకబడిన మండలాలు అయిన పెనగలూరు , చిట్వేల్ , పుల్లంపేట ఓబులవారిపల్లి , రైల్వే కోడూరు లలో ఉన్న సమస్యలన్నీ ముందున్న అధికారులు, శాసన సభ్యులతో సుదీర్ఘంగా కూడా చర్చించడం జరిగిందిని , ఇక్కడ ఉన్న భూ సమస్యలు అటవీ సమస్యలు, రోడ్డు సమస్యలు, పంచాయతీ సమస్యలు అతి త్వరలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకవైపు సంక్షేమం ,మరోవైపు అభివృద్ధి సమపాళ్లలో చేసేవిధంగా కూడా చర్యలు తీసుకుంటామని మరొకసారి మీడియా మిత్రుల ద్వారా అందరికీ జిల్లా ప్రజలందరికీ తెలియజేస్తున్నానన్నారు. అందరి ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల బౌండరీలు మాత్రమే మారాయని, ప్రభుత్వ పరిపాలనా విధానం, ముఖ్యమంత్రి ఆలోచనలు, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శకాలు యథాతథంగా కొనసాగుతాయన్నారు.జిల్లాల పునర్విభజన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు దగ్గరగా, వేగంగా పరిపాలన అందించడమేనని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే సంబంధిత మండల, డివిజన్, కలెక్టరేట్ కార్యాలయాలకు తరలించి, అవసరమైన చర్యలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి ఫైళ్లు రావడానికి ఎదురుచూడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ–ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అనవసర ప్రయాణాలు తగ్గించుకుని సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ–ఆఫీస్‌లో పని ప్రారంభించారని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ భవనాల్లో జిల్లా పేరు మార్పును వెంటనే చేపట్టి, ప్రజలకు కొత్త పరిపాలనా వ్యవస్థ స్పష్టంగా తెలియజేయాలన్నారు.అత్యవసర సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. జిల్లా పునర్విభజన వల్ల ప్రజలకు పరిపాలన మరింత సులభమైందని పనితీరుతో నిరూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందరూ సమిష్టిగా పనిచేస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారులందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజులలోపే పరిపాలన పూర్తిగా గాడిలో పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, రైల్వే కోడూరు మండల కేంద్ర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చౌడేపల్లి లో వైభవముగా గరుడ వాహనంపై వేణుగోపాలస్వామి ఊరేగింపు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 31 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లి లో ముక్కోటి ఏకాదశి తరువాత ద్వాదశి దినాన గరుడ వాహనముపై శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు కన్నుల విందుగా జరిగింది. ఊరేగింపు ఎదుట చెక్కభజనలు కోలాటలు వివిధ గ్రామీణ నృత్యాలు భక్తులను అలరించాయి. పట్టణంలోని అన్ని విధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. భజన మందిరం దగ్గర గల పుష్కరిణిలో చక్రస్నానం శాస్త్ర సంబంధం గా వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ చే స్టడీ మెటీరియల్ పుస్తకాలు పంపిణీ



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 31 రిపబ్లిక్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం చౌడేపల్లి శాఖ తరపున మండలంలోని 9ఉన్నత పాఠశాలల్లో 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో భాగంగా యుటిఎఫ్ కామ్రేడ్స్ అయినటువంటి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10వ తరగతి మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ మెటీరియల్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తారనే ఉద్దేశంతో అందజేశారు అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులలో2025-26 విద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన విద్యార్థికి రూ 1,01,116లు ప్రోత్సాహక బహుమతిగా అందజేయడం జరుగుతుందని ప్రతి ఒక పాఠశాలలోనూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇ. సహదేవయ్య ప్రధాన కార్యదర్శి జి. లోకనాథ్ రెడ్డి, కోశాధికారి డి. రమేష్ ,జిల్లా కార్యదర్శి సి. జగన్మోహన్ రెడ్డి యుటిఎఫ్ నాయకులైన కె. శంకరయ్య,సి. సూర్య ప్రకాష్, యం.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల ఖర్చుపై 1 శాతం సెస్ వెంటనే చెల్లించాలి

### సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆదేశాలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**జిల్లాలో అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలు చేపడుతున్న నిర్మాణ పనుల ఖర్చు మొత్తం నుండి ఒక శాతం సెస్‌ను కార్మిక శాఖకు వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కార్మిక శాఖ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ మరియు ఇతర కార్మికుల సంక్షేమ సెస్ చట్టం1996, నిబంధనలు1998ను అమలు చేస్తోందన్నారు.భవన నిర్మాణ చట్టం ప్రకారం పది మందికి పైగా కార్మికులు పనిచేసే ప్రతి నిర్మాణ పనిలో ఖర్చు అయ్యే మొత్తం నుండి ఒక శాతం సెస్‌ను మినహాయించి రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, విజయవాడకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలన్నారు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత భవన మరియు ఇతర కార్మికుల సంక్షేమానికి వినియోగిస్తుందన్నారు.రోడ్లు & భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో పాటు జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీ తదితర శాఖలు తమ పరిధిలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఒక శాతం సెస్‌ను మినహాయించుకుని ఒక వారం లోపు కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించాలని, పూర్తి వివరాలతో నివేదికను కలెక్టర్‌కు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ సీతాలక్ష్మి మాట్లాడుతూ, మున్సిపాలిటీ పనుల్లో సెస్ సక్రమంగా వసూలవుతుందని, పెద్ద శాఖల నుండి మాత్రం పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు, చెల్లించిన బిల్లులకు అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనులకు విడిగా సెస్ జమ చేయాలని, సంబంధిత ప్రొఫార్మాలను పూరించి కార్మిక శాఖ కార్యాలయాలకు పంపాలని అధికారులను కోరారు.మెంబర్ కన్వీనర్, డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు సెస్ చెల్లింపు విధానం, పాటించాల్సిన నిబంధనలు, సమర్పించాల్సిన ప్రొఫార్మాలపై జిల్లా కలెక్టర్‌కు మరియు అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు సీతాలక్ష్మి, సాంబశివ, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈవో నాసర్ రెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, డిప్యూటీ కమిషనర్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అడిషనల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎడీ ఇండస్ట్రీస్ డేనియల్, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, డీపీఓ భాస్కర్, సీపీఓ భారతి, జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్ర రావు, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి ప్రసాద్ భౌతిక కాయానికి నివాళిఅర్పించిన ఎంపీ మిధున్ రెడ్డి.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 31 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు గుంటిప్రసాద్ పార్దేవ దేహానికి బుధవారం పూల మాల వేసి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రేడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, రాయలసీమ జిల్లాల బూత్ కమిటీ కన్వీనర్ డిఆర్సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు,రైల్వేకోడూరు మాజీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు గుంటి ప్రసాద్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు

# డిసెంబర్‌లో 2.37 లక్షల మందికి రూ.104.23 కోట్ల పెన్షన్ల పంపిణీ

## నూతన సంవత్సరం కానుకగా ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా

### -సామాజిక పెన్షన్లు లబ్ధిదారుల ఇంటి వద్దకే కలెక్టర్ డా.ఏ.సిరి పంపిణీ









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31)**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకం కింద జిల్లాలో డిసెంబర్ మాసానికి గాను అర్హులైన 2,37,235 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.104.23 కోట్ల పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. నూతన సంవత్సరం కానుకగా జనవరి 1వ తేదీకి ముందుగానే, ఒక రోజు ముందే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేస్తోందన్నారు.బుధవారం ఉదయం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. అల్లాబీ, పెద్ద శబాసిం సాహెన్, తిరుపాలు లకు వృద్ధాప్య పెన్షన్లు, మహమ్మద్ రెహం, కైరున్‌బీ లకు వికలాంగుల పెన్షన్లు, కలాంకు అన్న అభయ హస్తం పెన్షన్, శ్రీనివాసులుకు కిడ్నీ వ్యాధి గ్రస్తుల పెన్షన్, వెంకటేష్‌కు పూర్తి స్థాయి వైకల్యం పెన్షన్‌లను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెన్షన్లు ప్రతి నెలా సరైన సమయంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పెన్షన్ పంపిణీ విధానంపై అభిప్రాయాలను సేకరించారు. ఇంటి వద్దకే పెన్షన్లు అందుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచే బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ ప్రారంభం.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ నేటి నుంచే అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారి, సిబ్బంది మరియు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రెవెన్యూ డివిజన్‌కు డోన్ ఆర్డీఓ నరసింహులు ఇంచార్జి ఆర్డీఓగా పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. గతంలో బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలు నంద్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలో, అలాగే బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల మండలాలు డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేవని తెలిపారు. ఈ కారణంగా ప్రజలు తమ అవసరాల నిమిత్తం నంద్యాల లేదా డోన్ పట్టణాలకు వెళ్లాల్సి వచ్చి అనేక ఇబ్బందులు, వ్యయ ప్రయాసలు ఎదుర్కొనేవారని వివరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, బనగానపల్లి నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలాలను ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురావడం ఆనందకర పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త రెవెన్యూ డివిజన్ ద్వారా పరిపాలన మరింత వేగవంతమై, సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ప్రారంభమైన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ కార్యకలాపాలు ప్రజలకు మరింత ఉపయోగకరంగా, పారదర్శకంగా సాగాలని, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

# నంద్యాల జిల్లా ప్రగతి పథంలో ముందుకు

## 2025లో పరిపాలనకు కొత్త దిశ చూపిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**
2025 సంవత్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. ప్రజలకు చేరువైన పరిపాలనతో జిల్లాలోని సమస్యలకు వేగవంతమైన పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యంగా పాలన కొనసాగించామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీనే 97 శాతం వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు.వ్యవసాయ రంగంలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణాన్ని పెంచినట్లు తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా సాధారణ పండ్ల తోటల విస్తీర్ణానికి అదనంగా 10 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించామని, నూతనంగా ఆయిల్ ఫామ్, యాపిల్ వంటి పంటల సాగును జిల్లాలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. చేపల ఉత్పత్తి రంగంలో 44 వేల మెట్రిక్ టన్నుల నుంచి 67 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచినట్లు తెలిపారు.పరిశ్రమల రంగంలో ఈ ఏడాది రెండు నూతన సిమెంట్ పరిశ్రమలను... అల్ట్రాటెక్, రామ్‌కో ఫ్యాక్టరీలను జిల్లాకు తీసుకువచ్చామని తెలిపారు. అలాగే రూ. 78.87 కోట్ల పెట్టుబడితో 1,476 సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 5,560 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. పర్యాటక రంగాభివృద్ధిలో భాగంగా శ్రీశైలంలో శ్రీ



వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సహకారంతో నూతన ఫోర్ స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టామని, దైవిక్ హోటల్, విటిఎస్ హాస్పిటాలిటీ సంస్థల ద్వారా మరో రెండు హోటళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు 15 వేల ఎకరాల భూమిని కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని చెంచులు, యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో భాగంగా జిల్లాలో 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ, కార్పొరేట్ సామాజిక నిధులతో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు.జాతీయ రహదారులు 167కె, 340బి, 340సి నిర్మాణాలకు సంబంధించి 100 శాతం భూసేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. మొంథా తుఫాను సమయంలో తక్షణ చర్యలు చేపట్టి ప్రజలను రక్షించినట్లు వివరించారు. పిజిఆర్ఎస్‌ను పగడ్బందీగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించామని తెలిపారు.కాగిత పాలనకు స్వస్తి చెప్పి జిల్లా స్థాయిలో 100 శాతం ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం జరుగుతోందని, డివిజన్, మండల కేంద్రాల్లోనూ ఈ-ఆఫీస్ పూర్తిస్థాయిలో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఇనిషియేటివ్స్, మొక్కల నాటకం, రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చురుకుగా పాల్గొంటోందని చెప్పారు. ఫీల్డ్ విజిట్స్, గ్రామస్థాయి పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థ అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 2026లో మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు

# మహిళల ఆరోగ్యం కోసం 'సఖి సురక్ష' కవచం.

## -న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదీ ఖానా వేదికగా 'సఖి సురక్ష' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' లక్ష్యంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 35 ఏళ్లు పైబడిన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అండగా నిలవడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బుల ముందుగా గుర్తించడం జరుగుతుందని రక్తహీనత, విటమిన్ మరియు ప్రోటీన్ లోపాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందన్నారు . రొమ్ము, గర్భాశయ మరియు నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ వంటి సమస్యలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు, 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్, ఏడాదికి 4 సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు మరియు అవసరమైనప్పుడు రెఫరల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, సీఎంఎం విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరానికి ముందస్తు కానుకగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### జిల్లా వాసులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు

### తెలిపిన జిల్లా కలెక్టర్జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పెన్షన్‌దారులకు జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒక రోజు ముందుగానే, డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్‌లో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన పెన్షన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని మొత్తం 2 లక్షల 16 వేల మంది పెన్షన్‌దారులకు రూ. 92 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డిసెంబరు 31వ తేదీననే విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఆర్థిక భద్రతతో జీవించేందుకు ఈ పెన్షన్ పథకం ఎంతగానో దోహదపడుతోందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా పి4 (ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలోని గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మను దత్తత తీసుకొని, వారి సంక్షేమం, బాగోగులు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఉన్నత స్థాయి ప్రజలు కూడా ముందుకు వచ్చి "బంగారు కుటుంబాలకు" చేయూతనిచ్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ జిల్లా వాసులకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నాలుగు వేల రూపాయల మొత్తంతో పాటు, నూతన సంవత్సరం సందర్భంగా పండ్లు, మిఠాయిలు కిట్ మరియు మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్" లో భాగంగా నంద్యాల జిల్లాలో 53 గ్రామాలను నాల్గవ దశ కు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాలన్నిటిలో ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పించేలా ర్యాలీలు మరియు గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రీసర్వే కార్యక్రమంలో కీలకమైన దశ అయిన గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ ఈ నెల రెండవ తేదీ నుండి ఈ 53 గ్రామాలన్నిటిలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత రైతులందరికీ ఇప్పటికే నోటీసులు అందజేయడం జరిగిందని తెలిపారు. కావున రైతులందరూ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, తమ వద్ద ఉన్న భూమి సంబంధిత పత్రాలు (డాక్యుమెంట్లు), ఫోటోలు తదితర వివరాలను సర్వే బృందానికి అందజేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. రీసర్వే ప్రక్రియ ద్వారా భూస్వామ్య హక్కుల స్పష్టత, భవిష్యత్ సమస్యల నివారణకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల రైతులందరూ బాధ్యతతో పాల్గొని, రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## లైఫ్ సర్టిఫికెట్ల కు జనవరి ఒకటి నుండి ఫిబ్రవరి 28 వరకు గడువు


**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నుండి జీవన ధ్రువపత్రాలు (లైఫ్ సర్టిఫికెట్లు) జనవరి 01 నుంచి ఫిబ్రవరి 28 వరకు సబ్ ట్రెజరీలు మరియు జిల్లా ట్రెజరీ కార్యాలయంలో స్వీకరిస్తామని జిల్లా ఖజానా మరియు గణాంకాల అధికారి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి గారు తెలిపారు. పెన్షనర్లు తమ జీవన ధ్రువపత్రాలను ట్రెజరీ కార్యాలయాల్లోనే కాకుండా, ఆన్‌లైన్ ద్వారా 'జీవన్ ప్రమాణ్' పోర్టల్‌లో ఎక్కడి నుంచైనా సమర్పించవచ్చని, అలాగే మొబైల్ ఫోన్‌లో 'జీవన్ ప్రమాణ్' యాప్ ద్వారా కూడా జీవన ధ్రువపత్రాలు సమర్పించే సదుపాయం ఉందని ఆమె తెలిపారు.. పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనట్లయితే, సమీపంలోని సబ్ ట్రెజరీ లేదా జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతి ట్రెజరీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 28లోపు జీవన ధ్రువపత్రాల నమోదు పూర్తి చేయని పెన్షనర్లకు మార్చి నెల పెన్షన్ నిలిపివేయబడే అవకాశం ఉన్నందున, ప్రతి రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారుడు తప్పనిసరిగా నిర్ణీత గడువులోపు తమ జీవన ప్రమాణ్ పత్రాలను నమోదు చేయవలసిందిగా ఆమె కోరారు.

## ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించుకుందాం.

### మండల ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### ఎస్సై రామ్మోహన్ రెడ్డి.

**మహానంది డిసెంబర్ 31,(రిపబ్లిక్ న్యూస్):**
ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం అని మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..ముందుగా మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు ముందు 2025 డిసెంబర్ 31 న రాత్రి ప్రజలు సంబరాలు చేసుకునే సమయంలో సుఖ సంతోషాలతో కుటుంబంతో చేసుకోవాలని అన్నారు.రోడ్ల పై



బహిరంగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై తిరుగే వారు అటువంటి అతిక్రమ చర్యలను మానుకోవాలని అని తెలిపారు.కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని సూచించారు. యువకులు రోడ్లపై సైలెన్సర్లు తీసేసి అధిక శబ్దంతో తిరిగినా లేక రోడ్లపై పటాకులు పేల్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. మండల ప్రజలు పండుగ వేళ ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు నెలకొల్పుకోకుండా కుటుంబంతో సంతోషంగా పండుగ దినాన్ని ఆనందించాలని ఎస్సై ఎన్. రామ్మోహన్ కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

### ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి :జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**ఆదిలాబాద్ 31 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** జిల్లా కేంద్రం లో బుధవారం రోజు స్థానిక బొక్కల్ గూడ సవారీ బంగ్లా లో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ అదిలాబాద్ అర్బన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబెద్కర్ చిత్రపటానికి గౌరవ జిల్లా కలెక్టర్ గారు మరియు అధికారులు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని. అన్ని వర్గాల వారికీ రాజ్యాంగం ద్వారాన హక్కు రావడం జరిగిందన్నారు. చదువుతో గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు అరవర్చుకోవాలని, ఆడపిల్లలకు పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు



పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడిపోతున్నారని, జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని అన్నారు. అందరు చట్టాన్ని గౌరవించాలని, సేవాభావం కలిగి ఉండాలని, మనం చేసిన మంచి పనులతో సమాజంలో చిరస్థాయిగా నిలవాలన్నారు. గుట్క లాంటి కాన్సర్ కారకమైన చెడు అలవాట్లు విడాలని మరియు ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలనీ కొత్త సంవత్సరం నుండి తీర్మానించుకోవాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ అయిండ్ల.శశికాంత్, తోట.విజయ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, అదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ సంపతి శ్రీనివాస్, 1 టౌన్ ఎస్సై అశోక్, యంఈవో సోమయ్య,(సిడిపిఓ)సంధ్యారాణి,(ఐసిడిఎస్) సుపెర్వైసర్ స్వరాజ్య లక్ష్మి, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ దేవిదాస్, వికలాంగుల సంక్షేమ యూనియన్ ఇమ్రాన్, ఆదిలాబాద్ అర్బన్ మండల గిర్దావర్ ఎజ్వేందర్, ఇతర రెవిన్యూ సిబ్బంది, వార్డు-28 ప్రజలు ఇతర అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,సామజిక కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల సర్పంచ్ నిరేటి శ్రీనివాస్ ను సన్మానించిన జడ్పీటీసీ మజీ జదవ్ అశ్విని



**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామం సర్పంచ్ గా గెలుపొందిన నిరేటి శ్రీనివాస్,వార్డు సభ్యుడు కొక్కెర రాజు ని తాజా మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని ని స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలవగా వారికి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## కుక్కల నుండి రక్షించండి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కుక్కల సమస్య గురించి రాయికల్ మున్సిపల్ కమిషనర్ కి తొమ్మిదో వార్డుకు చెందిన బత్తినీ నాగరాజు గోనె మహేష్ దేవా కాశవేణి రాజేష్ కొత్తపల్లి సంజీవ్ రాయిల్ల ప్రభాకర్ హఫీజ్ వినతిపత్రం ఇచ్చారు కమిషనర్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

## ఆదిలాబాద్ జిల్లా మన ముదిరాజ్ మహాసభ

# జిల్లా యువజన అధ్యక్షుడిగా కంచం లక్ష్మణ్ ముదిరాజ్ నియామకం .





**ఆదిలాబాద్ 31 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** బుధవారం రోజు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి మన ముదిరాజ్ మహాసభ సమావేశం ఏర్పాటు సందర్భంగా అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం లోని కంచం లక్ష్మణ్ ముదిరాజ్ ను ఆదిలాబాద్ జిల్లా యువజన ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్,చొప్పరి.శంకర్ నియమించారు. చొప్పరి. శంకర్ మాట్లాడుతూ తెలంగాణ మనముదిరాజ్ మహాసభ కులాన్ని,జాతిని ఐక్యం చేస్తూ జిల్లా, మండల కమిటీలను, జిల్లా, మండల అనుబంధ విభాగాలను నిర్మాణం చేయడం ద్వారా ముదిరాజులను చైతన్యం చేసి మన కుల అభ్యున్నతికి,పురోగతికి, సంక్షేమానికి,విద్య,ఉద్యోగ,ఉపాధి,సామాజిక,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, రంగాలలో పురోగాభివృద్ధికి కృషి చేస్తారని విశ్వసిస్తున్నాము.తెలంగాణ మనముదిరాజ్ మహాసభ నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చటంలో రాష్ట్ర అధ్యక్షుల వారి ఆదేశానుసారం తగిన రీతిలో మీ బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

## బోర్నపల్లి కోడిపెల్లి రవిని సన్మానించిన విద్యుత్ అధికారులు

**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)** బోర్నపల్లి గ్రామ యువ అన్ మైండ్ కాంట్రాక్ట్ విద్యుత్తు కార్మికుడు కోడిపెల్లి రవిని ఈరోజు 2025 బోర్నపల్లిసంవత్సరం ముగింపు సందర్భంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ విద్యుత్తు వినియోగం బాధ్యత క్రమంలో బోర్నపల్లి గ్రామాన్ని ప్రజలను అవగాహనపరిచి విద్యుత్ వినియోగాన్ని వివరించి విద్యుత్తు వినియోగంలో భాగంగా గ్రామం ప్రతి ఇంటి నుంచి విద్యుత్తు బకాయిలను సక్రమంలో చెల్లింపు విషయంలో బాధ్యత వహించి ఎప్పటికప్పుడు వారిని మా విద్యుత్ అధికారులకు మీరు సహకరించాలని సూచనలు చేస్తూ విద్యుత్తు ఫీజులను వసూలు చేసి రాయికల్ మండలంలో మొదటి స్థానంలో నిలిచిన బోర్నపల్లి గ్రామానికి చెందిన కోడిపెల్లి రవి ని సన్మానించి వారిని ప్రోత్సహించిన విద్యుత్ అధికారులు రాజేశం సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆంజనేయులు లైన్మెన్, మహేష్ అభినందించి సన్మానించారు రాయికల్ మండల విద్యుత్ వినియోగదారులు అభినందనలు తెలిపారు



# రాయికల్ ఎంపీడీఓ స్ ఐ లను కలిసిన మహితపూర్ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ వార్డ్ సభ్యులు







**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రాములో ఎన్నికైనటువంటి ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు ఇతర నాయకులు కలిసి మర్యాద పూర్వకంగా ఎంపీడీఓ చిరంజీవి ని మండలం పరిషత్ ఆఫీసులో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు ని రాయికల్ రక్షక బట నిలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాలతోపాటు శాలువా తో పాటు సత్కరించడం జరిగినది ఇ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, జగిత్యాల జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, వార్డ్ సభ్యులు అనుమల్ల రమ, కొల్లా ప్రమీల, బొమ్మేన లక్ష్మి, నేమిల్ల లత, లింగంపల్లి లక్ష్మణ్, బుస గంగ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమల్ల సత్యనారాయణ, నేమిల్ల స్వామి రెడ్డి, కొల్లా బుచ్చిరెడ్డి, కొల్లా నారాయణ, బొమ్మేన బాబు, లంక దాసరి తిరుపతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన క్షేత్రపర్యటనకు హాజరైన మండల విద్యాధికారి రాఘవులు అక్కడ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయం చాలా విలువైనది అని, సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 2026 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, ఉపాధ్యాయులు అభయ్ రాజ్, రచన, సీఆర్పీ రవీందర్, సీసీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# రాయికల్ పట్టణంలో కుక్కలు కోతుల నుండీ రక్షించండి బాబోయ్!!

**-కుక్కలను కోతులను వెంటనే పట్టుకోండి రాయికల్ పట్టణ శాఖ బిజెపి అధ్యక్షులు కురుమల్లారెడ్డి డిమాండ్**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మార్కండేయ నగర్ లో వృద్ధురాలపై వీధి కుక్కల దాడి వృద్ధురాలిని కింద పడేసి తలకు తీవ్ర గాయాలు చేసిన వీధి కుక్కలు వెంటనే చూసినా కాలనీవాసులు కుక్కలను తరిమి అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది కుక్కల విషయంగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసి పట్టించుకోలేదు అధికారులు సూచనలు చేయాలి కానీ ఏ సూచన చేయకపోవడం మహా విడ్డూరంగా ఉంది అని బిజెపి నాయకులు కురుమల రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి అన్నారు అతను స్వయంగా పలుమార్లు వినతి పత్రాల నుంచి జగిత్యాల నిర్మల్ రోడ్డుపై బైటంచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి రాయికల్ ఎస్సై సుధీర్ రావు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ హామీ కూడా ఇచ్చారు ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకున్న దాఖలాలు లేవు కుక్కల విషయంగా ప్రభుత్వం పట్టించుకోదు అనే విషయం అందరికి తెలిసిందే ప్రజా ప్రతినిధులు గా ఎన్నికైన వారే పట్టించుకోనప్పుడు!! ఎవరు పట్టించుకుంటారు!!! ఆదాయం అందరికి కావాలి సమస్యలు మాత్రం మాకు చెప్పకండి?అనే రీతిలో రాయికల్ పట్టణ సమస్యలున్నాయి కుక్కలు కోతులు విపరీతంగా పెరిగి ప్రజలపై బర్లు గొర్లు వాటిని కూడా వదలడం లేదు ఈ సమస్యపై ప్రజలే దాదాపు రెండు లక్షల రూపాయలు జమచేసి అందరం ఏకమై దానికి సామాజిక కార్యకర్త చింతకుంట సాయికుమార్ బిజెపి కార్యకర్తలైన కురుమ మల్లారెడ్డి సామల్ల సతీష్ ఎన్నిక చేసి వారి ద్వారా కుక్కలు కోతులు పట్టించే విధంగా చూడాలని రాయికల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు



### కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో

## కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతుల పూజలు

**రాయికల్ పట్టణం డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులతో ముక్కోటి ఏకాదశి సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం , కొండగట్టు అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పులి మధుసూదన్ గౌడ్ కలిసి ఆంజనేయస్వామి ఆశీర్వచనం తిసుకున్నారు ఆలయ అధికారులు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు సాల్వలతో సత్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ కొండగట్టుకు రావడం జనవరి 3న ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన గురించి వివరాలు తెలుసుకున్నట్లు తెలిసింది



# మైతపూర్ ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు చేయండి.

**-డి ర్ డి ఒ కు వినతి పత్రం అందిస్తున్న మహితాపూర్ సర్పంచ్ వార్డ్ సభ్యులు**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో బుధవారం రోజున 15 వ సామజిక తనిఖీ ఉపాధి హామీ గ్రామ సభ స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో,ఏర్పాటు చేసి గత గ్రామంలో పనులను చదివి 470 ఉపాధి హామీ కూలీల జాబు కార్డు కలిగి ఉండి ఇందులో నుండి 260 మంది పని చేసి వారికి 23 లక్షలు పై చిలుకు వారి ఖాతాలో పని చేసిన వేతనం జమ చేయటం జరిగిందని మెటీరియల్ రూపకం లో ఒక లక్ష 16 వేల రూపాయలు జరిగింది అని డి ర్ పి రమ్య తెలిపారుఇట్టి గ్రామ సభలో గ్రామానికి సంబదించిన పలు సమస్యల పై నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న వారి అందరికి ఉపాధి హామీ కార్డులు ఇవ్వాలని గ్రామం లో మెయిన్ రోడ్లకు ఇరువైపులా రోడ్లకు మీదికి వచ్చిన పెరిగిన పిచ్చి మొక్కలను ఉపాధి హామీ కూలీల తోని తొలగించాలని గ్రామంలోని నూతనంగా నిర్మించుకున్నటువంటి టాయిలెట్ ఇది వరకు నిర్మించినటువంటి నిధులను వెంటనే మంజూరు చేయాలని, మరియు పోరుమాళ్ళ నుండి మహితాపూర్ మీదిగా రాయికల్ నకు పోవు పెద్ద వాగులో పూర్తిగా మట్టితో నిండి పోయి వాగు మొత్తం పాల సముద్రం తో ఇతర మొక్కలతో నిండిపోయింది. వాగులో ని నీరు రాక ఇబ్బంది పడుతున్నారని, వాటిని వెంటనే కూలీల తో తొలిగించినట్లు అయితే రైతలకు గ్రామం లోని మంచి తాగు నీటి బావులకు ఎంతో ప్రయోజనంకరంగ ఉంటుంది అని,గ్రామంలో కెనాల్ లో శుభ్రం చేయించాలని, గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విధార్థులు చదువు కొనుట కొరకు గదులు సరోపోవుట లేనందున రెండు అదనపు గదులు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజురు చేయాలనీ అలాగే ప్రైమరీ స్కూల్ వద్ద ప్రహరీ గోడ టాయిలెట్స్ మంజూరు చేయగలరు అని సర్పంచు తలారి నాగమణి రాజేష్ ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్,వార్డ్ ల

## రాయికల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్సై సుధీర్ రావు ప్రత్యేక పూజలు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)** ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ చిట్ న్నేని సుధీర్ రావు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గల ఉత్తర ద్వారం కలిగి ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరునాగిరి వేణుగోపాల్ గోవిందుల శ్రీనువాస్ నర్సయ్య ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకుల బృందం సుధీర్ రావు కు ప్రత్యేకంగా ఆలయ విశేషాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ విశ్వశాంతి పాఠశాల యజమాన్యం మచ్చ గంగాధర్ గుడేటి కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జగిత్యాల జీవన్ రెడ్డికి 2026నూతన సంవత్సర శుభాకాంక్షలు

**---రాయికల్ కాంగ్రెస్ నాయకులు**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల నియోజకవర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దశీడి భూమ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మ్యకల రమేష్ మూటపెల్లి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాజేందర్ రెడ్డి జగిత్యాల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివకుమార్ జగిత్యాల్ యువజన నాయకుడు కొయ్యడి మైపాల్ రెడ్డి కొత్తపేట చింతలపేట గంగరెడ్డి బత్తిని భూమయ్య బత్తిని నాగరాజ్ మైతాపూర్ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ కుమ్మరి పెల్లి సర్పంచ్ గుమ్మడి సంతోష్ భూపతిపూర్ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ గన్నవరం ప్రభాకర్ గట్టు లక్ష్మి నర్సయ్య తదితరులు జీవన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆర్టీసీ డిపో అధ్యక్షులు పదవీ విరమణ



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 31:**



27 సంవత్సరాలు కండక్టరుగా,11 సంవత్సరాలు ాణజగా మరియు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కు అధ్యక్షులుగా అటు సంస్థకు, ఇటు యూనియన్ అత్యంత సేవలందించిన శ్రీ యస్.మునస్వామి, ఈరోజు( 31.12.2025) తేదిన పదవీ విరమణ చేశారు.వారికి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కుప్పం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి.కె.స్వామి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీ నారాయణ,యం.ఫ్.విజయకుమార్, **NMUA** డిపో గౌరవాధ్యక్షులు శ్రీ డా"డి.సుధీర్ గారు, జిల్లా అధ్యక్షులు వి.మోహన్, జిల్లా కార్యదర్శి ఎ.ఉపేంద్ర ,సభాధ్యక్షులు యం.జి.ప్రసాద్ కుమార్,జి.మునెప్ప,నవీన్, రహంతుల్లా, దిలీప్,మొగిలీశ్వర్,జయశంకర్ మరియు యస్.మునస్వామి గారి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

## పలు అధికారులకు ఎస్సీ హాస్టల్ విద్యార్థినిల

# నూతన సంవత్సర శుభాకాంక్షలు









**అందోల్ తినిధి డిసెంబర్ 31( రిపబ్లిక్ న్యూస్)**ఈరోజు సాయంత్రం ాజ హాస్టల్ కు సంబంధించి చిన్నారి మా చెల్లెల్లు అలాగే హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి మేడం గారితో సహా విద్యార్థులు కృపాలిక, కీర్తన, మాధురి, సంధ్య, కావేరి, అంభిక శ్రావణి ఈరోజు రేపు జరుపబోయే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి గౌరవ ఎమ్మార్వో గారు మధుకర్ రెడ్డి గారు గౌరవ సిఐ గారు అనిల్ కుమార్ గారు గౌరవ ఎస్సైస్త్ర గారు పాండు గారు అలాగే జోగిపేట మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ చిట్టిబాబు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వారు రావడం గ్రీటింగ్ ఇవ్వడం మేడం గారికి మా తోటి చెల్లెలుస్త్ర విద్యార్థులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అందరికీ శు భాకాంక్షలు ఈ నూతన సంవత్సరం 2026 మనందరిలో రోజు వారి జీవితములో పోరాటాన్ని విజయాన్ని ఆనందాన్ని సంతోషాన్ని ప్రతి ఒక్కరి కుటుంబాలకు ఆ భగవంతుడు అందజేయాలని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు శు భాకాంక్షలుూా

# మెట్ పల్లి లో బయటపడ్డ భారీ హనీ ట్రాప్ ముఠా

### రౌడీ షీటర్ నేతృత్వంలో విచ్చలవిడి దందా -ఉచ్చులో పడితే నగ్న వీడియోలు తీసి బ్లాక్మెయిల్

**-- ముగ్గురు నిందితుల అరెస్టు. ముగ్గురు పరారీ -వ్యాపారి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు - రౌడీ షీటర్ సహా ముగ్గురు కటకటాల్లోకి**

**రాయికల్ పట్టణం డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి అమాయక వ్యక్తులను. ముఖ్యంగా ధనవంతులను టార్గెట్ చేస్తూ మహిళలతో వలవేసి. ఏకాంతంగా ఉన్న సమయంలో నగ్న వీడియోలు తీసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఒక్క ప్రమాదకరమైన హనీ ట్రప్ ముఠాను. మెట్టుపల్లి పోలీసులు సేదించారు. ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్న రౌడీ షీటర్ కోరుట్ల రాజుతో పాటు మరో ఇద్దరినీ అరెస్టు చేసి. వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్పల్లి సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ దుబ్బవాడకు చెందిన కోరుట్ల రాజ్కుమార్ అలియాస్ రాజు పై గతంలోనే పలు కేసులు ఉండటంతో పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని దురాశతో రాజు. భర్తకు దూరంగా ఉంటున్న బలుమూరి స్వప్న అని మహిళతో చేతులు కలపాడన్నారు. వీరిద్దరితో పాటు బట్టు రాజశేఖర్. సుంకటి వినోద్. పులి అరుణ్. మగాని దేవా నరసయ్యలు ఒక్క ముటగా ఏర్పడ్డారన్నారు. ఈ క్రమంలో మెట్పల్లి




హనుమాన్ నగర్ లోని బచ్పన్ స్కూల్ సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకున్న ఈ ముఠా. మహిళల పట్ల బలహీనత ఉన్న ధనవంతుల ఫోన్ నెంబర్లు సేకరించే వారన్నారు. స్వప్న వారితో ఫోన్లో కవ్వించి మాట్లాడుతూ తన గదికి రప్పించేదన్నారు. బాధితులు లోపలికి వెళ్లి నగ్నంగా ఉన్న సమయంలో నిందితులు ఒక్కసారి గదిలోకి ప్రవేశించి సెల్ఫోన్లలో వీడియోలు తీసేవారన్నారు. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి లక్షలాది రూపాయలు వసూలు చేసేవారన్నారు. ఇప్పటికే ఈ ముఠా పలువురిని బ్లాక్మెయిల్ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో మూడు నెలల క్రితం మెట్ పెలి కి చెందిన ఒక్క వ్యాపారిని టార్గెట్ చేసిన ఈ ముఠా ఈ నెల 28న ప్లాన్ ప్రకారం గదికి పిలిపించి నగ్న వీడియోలు తీసిందని సీఐ తెలిపారు. విషయం బయటకు రాకుండా ఉండాలంటే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. లేదంటే చంపేస్తామని బెదిరించారని బెదిరింపులకు పాల్పడ్డారని వెల్లడించారు. బాధితుడు ధైర్యంతో పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా గుట్టు రట్టు అయిందన్నారు. కోరుట్ల రాజ్ కుమార్ ( రౌడీ షీటర్) మా గాని దేవ నరసయ్య. బల్మూరి స్వప్న లను అరెస్టు చేశామని. ఎద్దండికి చెందిన బట్టు రాజశేఖర్. మూలరాంపూర్ కు చెందిన సుంకిటి వినోద్. మెట్టు పల్లికి చెందిన పులి అరుణ్ అనే రౌడీషీటర్లు పరార్ ఉన్నట్లు తెలిపారు. వారి నుండి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. అందులో గతంలో వారు చేసిన బ్లాక్మెయిల్ వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఇటువంటి మోసగాళ్లపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మెట్పల్లి సీఐ అనిల్ హెచ్చరించారు. సిఐ అనిల్ కుమార్ ఎస్సై పబ్బ కిరణ్తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ నేరానికి సంబంధించిన వివరాలు తెలిపారు సోషల్ మీడియా లేదా అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఎవరైనా ఇటువంటి వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ ముఠా గుట్టురట్టు చేసిన సీ.ఐ.వారి బృందాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

**విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ**

హైదరాబాద్,డిసెంబర్31:
ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాక్రి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

---------------

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవదహనం

**ఆరుగురు మహిళలకు జీవితఖైదు**

జగిత్యాల,డిసెంబర్31:
ఓ సాఫ్ట్‌వేర్ సజీవదహనం కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటు పదివేల చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రాచర్ల పవన్‌కుమార్(38) సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి భార్యతో పాటు మరో ఐదుగురు మహిళలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయాన్ని, దాని పక్కనే కుటీరాన్ని నిర్మించుకున్నారు. విజయ్ తమ్ముడు జగన్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బావ పవన్‌కుమార్, భార్య కృష్ణవేణితో కలిసి 2020 అక్టోబరు 28న రాత్రి మంజునాథ ఆలయానికి చేరుకున్నారు. పవన్‌కుమార్ చేతబడి చేయించి తన భర్తను చంపించాడనే అనుమానంతో అక్కడే ఉన్న జగన్ భార్య సుమలత బంధువులతో కలిసి అతన్ని కుటీరంలోని ఓ గదిలో బంధించింది. అందరూ కలిసి.. పవన్ ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు వచ్చి గది తాళం తీసే సరికే పవన్‌కుమార్ పూర్తిగా దహనమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుగురి మహిళలను నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ ఆరుగురు మహిళలకు జీవిత ఖైదు, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి



తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య

తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

## కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

### జనవరి 8న మంత్రివర్గ సమావేశం -కీలక అంశాలపై చర్చించే అవకాశం

అమరావతి, **డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**
కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

-----

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

### మైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు

హైదరాబాద్, **డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)** ::యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.
యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

## ఆగని యూరియా కష్టాలు

### చల్లటి చలిలో క్యూలైన్లు

వరంగల్,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**




యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

## అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

### కొత్తగా మళ్లీ ల్యాండ్‌పూలింగ్‌కు రంగ సిద్ధం

అమరావతి,**డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**



అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

### లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబై, **డిసెంబర్31( రిపబ్లిక్ న్యూస్)**




గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి
గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది
÷న్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



# మెగాస్టార్‌కు నేను వీరాభిమానిని: నవీన్ పోలిశెట్టి

ఆడియన్స్ 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూసి తమ సినిమాకు వస్తారని ఆకాంక్షించిన నవీన్ మెగాస్టార్ చిరంజీవికి తాను వీరాభిమానినని హీరో నవీన్ పోలిశెట్టి పేర్కొన్నారు. నవీన్ హీరోగా, దర్శకుడు మారి తెరకెక్కించిన చిత్రం 'అనగనగా ఒక రాజు' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. చిత్ర ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో నిర్వహించిన ఈవెంట్‌లో నవీన్.. సంక్రాంతికే వస్తున్న మెగాస్టార్ చిరంజీవి సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'తో పోటీపై మీడియా ప్రశ్నించగా, మెగాస్టార్ పై తన అభిమానాన్ని వెల్లడించారు. సామాన్య కుటుంబంలో పుట్టినవారు కూడా స్టార్‌గా ఎదగవచ్చని చిరంజీవి ఎంతో మందికి సూర్తినిచ్చారని, ఈరోజు తన లాంటి ఎంతోమంది ఇండస్ట్రీలోకి వచ్చి హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారంటే దానికి కారణం మెగాస్టారేనని పేర్కొన్నారు. ఆడియన్స్ అందరూ ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూసి తమ సినిమా చూడటానికి వస్తారని అనుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఆయనకు వీరాభిమానినని చెప్పుకున్నారు.


అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా చిత్రీకరించిన 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీ సంక్రాంతి సందర్భంగా జనవరి 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, నవీన్ హీరోగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు' జనవరి 14న థియేటర్లలో విడుదల అవుతోంది.



# ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంలో 'అనిత'గా రిద్ధి కుమార్...

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రముఖ దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్ థ్రిల్లర్ చిత్రం 'ది రాజా సాబ్' నుంచి మరో ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రిద్ధి కుమార్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. ఈ సినిమాలో ఆమె 'అనిత' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సోషల్ మీడియా వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకుంటూ.. "ది రాజా సాబ్ ప్రపంచం నుంచి అనితను కలవండి. సహజంగానే మిమ్మల్ని ఆకర్షించే వ్యక్తిత్వం ఆమెది" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించింది.

ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో భారీ అంచనాలను రేకెత్తించింది. హారర్ అంశాలకు మారుతి మార్క్ కామెడీ తోడవ్వడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ప్రభాస్ హిప్నోటైజ్ అయ్యే సన్నివేశాలు, వీటీవీ గణేశ్ తో సాగే సంభాషణలు నవ్వులు పూయిస్తాయని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది. మరోవైపు ఈ చిత్రంలో సంజయ్ దత్ ఒక ఎక్సార్సిస్ట్‌గా, హిప్నోటిస్ట్‌గా కనిపించనున్నారు. ఇక ప్రభాస్ డెమన్ (దెయ్యం) గెటప్‌లో సిగార్ తాగుతూ, తలక్రిందులుగా కూర్చున్న షాట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రభాస్ కెరీర్‌లోనే ఇది తొలి పూర్తి స్థాయి హారర్ ఎంటర్టైనర్ కావడం విశేషం. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం, కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రం 2026 జనవరి 9న థియేటర్లలో సందడి చేయనుంది.



# యశ్ 'టాక్సిక్' నుంచి నయనతార క్రేజీ ఫస్ట్ లుక్ విడుదల

'కేజీఎఫ్ 2'తో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఈ రోజు నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో.. చేతిలో గన్ పట్టుకుని, కళ్లలో తీక్షణతతో నయనతార ఎంతో స్టైలిష్‌గా, అంతే ప్రమాదకరంగా కనిపిస్తున్నారు. ఆమె హావభావాలు సినిమాలోని ఇంటెన్సిటీని, భారీతనాన్ని తెలియజేస్తున్నాయి. ఈ పాత్ర గురించి డైరెక్టర్ గీతు మోహన్ దాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నయనతార స్టార్ డమ్ గురించి, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ గురించి మనందరికీ తెలిసిందే. కానీ 'టాక్సిక్'లో ఆమెలోని సరికొత్త నటనా ప్రతిభను చూస్తారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను" అని ఆమె పేర్కొన్నారు.

ఈ చిత్రంలో ఇప్పటికే కియారా అద్వానీ 'నాడియా'గా, హుమా ఖురేషి 'ఎలిజబెత్'గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. యశ్, వెంకట్ కే నారాయణ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, నేషనల్ అవార్డ్ విన్నర్ రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. జాన్ విక్ ఫేమ్ జేజే పెర్రీతో పాటు అన్బరివ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు పలు భాషల్లో డబ్ చేయనున్నారు. ఉగాది, ఈద్ పండుగలను పురస్కరించుకుని 2026 మార్చి 19న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.





# ప్రముఖ బాలీవుడ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్‌పై తమన్ ఫైర్

బాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో పేరున్న అనలిస్ట్ తరణ్ ఆదర్శ్‌పై టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఒక్కసారిగా సీరియస్ అయ్యాడు. ఈ వ్యవహారానికి కారణం రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'ది రాజాసాబ్' ట్రైలర్ 2.0. తాజాగా ఈ ట్రైలర్ రిలీజ్ కావడంతో సోషల్ మీడియాలో హంగామా నెలకొంది. తరణ్ ఆదర్శ్ కూడా ట్రైలర్‌పై తన అభిప్రాయాన్ని ట్విట్టర్‌లో షేర్ చేశాడు. అయితే ఆ ట్వీట్‌లో సినిమా మ్యూజిక్ డైరెక్టర్ అయిన ఎస్.ఎస్. తమన్ పేరును ప్రస్తావించకపోవడం వివాదానికి దారితీసింది. ఈ విషయం గమనించిన తమన్ అభిమానులు వెంటనే స్పందించారు. "ఇంత పవర్‌ఫుల్ ట్రైలర్‌కు మ్యూజిక్ ప్రధాన కారణం. అయినా తమన్ పేరు ఎందుకు లేదు?" అంటూ తరణ్ ఆదర్శ్‌ను సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఈ చర్చ కాస్తా వైరల్ అవడంతో చివరికి స్వయంగా తమన్ రంగంలోకి దిగాడు. తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచే స్పందించిన ఆయన, **Music by Thaman S. This is my Twitter ID**అంటూ తన ఖాతాను ట్యాగ్ చేస్తూ ఘాటుగా రిప్లై ఇచ్చాడు. ఈ ఒక్క లైన్ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉండగా, కొంతమంది నెటిజన్లు మాత్రం తరణ్ ఆదర్శ్ ఉద్దేశపూర్వకంగానే తమన్ పేరు వదిలేశాడని అభిప్రాయపడుతున్నారు. బాలీవుడ్‌లో సౌత్ టెక్నీషియన్లకు సరైన క్రెడిట్ ఇవ్వకపోవడం ఇదే మొదటిసారి కాదని కూడా కామెంట్లు చేస్తున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్ 2.0లో ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను మెప్పించింది. మొత్తానికి, 'ది రాజాసాబ్' ట్రైలర్ 2.0 చుట్టూ సినిమా కంటే ముందే సోషల్ మీడియాలో మ్యూజిక్, క్రెడిట్‌లపై చర్చలు జరుగుతున్నాయి. ఈ వివాదం సినిమా మీద ఉన్న క్రేజ్‌ను మరింత పెంచుతోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# తొలిసారిగా నటుడిగా ఏఆర్ రెహ్మాన్...

ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ తన అభిమానులకు భారీ సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. దశాబ్దాలుగా తన సంగీతంతో కోట్లాది మందిని ఉర్రూతలూగించిన ఆయన, ఇప్పుడు వెండితెరపై నటుడిగా ఆరంగేట్రం చేస్తున్నారు. ప్రభుదేవా ప్రధాన పాత్రలో మనోజ్ ఎన్.ఎస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మూన్‌వాక్' చిత్రంలో రెహమాన్ నటించనున్నారు. బిహైండ్‌వుడ్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన క్యారెక్టర్ పోస్టర్లు తాజాగా విడుదలై ఆసక్తిని రేపుతున్నాయి.



విశేషమేమిటంటే.. ఈ చిత్రంలో రెహమాన్ సంగీత దర్శకుడిగా కాకుండా, ఒక కల్పిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన ఇందులో ఓ 'కోపమున్న యువ దర్శకుడి' పాత్రను పోషిస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. అంతేకాకుండా, తన కెరీర్లో తొలిసారిగా ఈ సినిమాలోని మొత్తం ఐదు పాటలను రెహమానే స్వయంగా పాడటం మరో విశేషం. ఈ సందర్భంగా దర్శకుడు మనోజ్ ఎన్.ఎస్ మాట్లాడుతూ.. "ప్రభుదేవా, ఏఆర్ రెహమాన్‌లతో కలిసి 'మయిలే' అనే పాటను షూట్ చేయడం అద్భుతమైన అనుభవం. ఈ పాటలో రెహమాన్ సార్ కనిపిస్తారు. ఆ తర్వాత నేను చెప్పిన కథ నచ్చడంతో ఆయన సినిమాలో ఒక పూర్తి స్థాయి సన్నివేశంలో నటించడానికి ఒప్పుకున్నారు. ఇది ప్రేక్షకులకు కచ్చితంగా సర్ ప్రైజ్ ఇస్తుంది" అని తెలిపారు. ఇక ఈ చిత్రంలో ప్రభుదేవా 'బాబుట్టి' అనే యువ కొరియోగ్రాఫర్ పాత్రలో నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ యోగి బాబు ఏకంగా మూడు విభిన్న పాత్రల్లో (కవరిమాన్ నారాయణన్, ఆట్టుక్కాల్ అళగు రాజా, దుబాయ్ మాథ్యూ) కనిపించనున్నారు. వీరితో పాటు అర్జున్ అశోక్, అజు వర్గీస్, రెడిన్ కింగ్స్ లే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2026 మే నెలలో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# మూడేళ్లలోనే రూ. 13 కోట్లు సంపాదించిన ఐబొమ్మ రవి



ఐబొమ్మ రవి వ్యవహారం రోజురోజుకు మరింత సంచలనంగా మారుతోంది. పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అతడి అక్రమ కార్యకలాపాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతోంది. కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ఐబొమ్మ రవి సుమారు రూ.13 కోట్ల వరకు సంపాదించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆదాయంలో దాదాపు రూ.10 కోట్లను పూర్తిగా విలాసవంతమైన జీవనశైలికే ఖర్చు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఖరీదైన పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లు, లగ్జరీ ప్రయాణాలు... ఇలా హైఫై లైఫ్ గడపడమే అతడి ప్రధాన లక్ష్యంగా మారిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రవి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న సుమారు రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారు. దర్యాప్తులో మరో షాకింగ్ విషయం ఏమిటంటే ఐబొమ్మ రవికి పైరసీపై ఆసక్తి ఇప్పటిది కాదు. 2007 నుంచే అతడికి ఈ అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అప్పటి నుంచే తన స్నేహితుల సర్టిఫికెట్లు, ఐడెంటిటీ డాక్యుమెంట్లను వారి తెలియకుండానే దొంగిలిస్తూ అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. ప్రహ్లాద్, అంజయ్య, కాళీ ప్రసాద్ వంటి వ్యక్తుల ఆధార్, పాన్ వంటి కీలక పత్రాలను సేకరించి... వాటిపై తన ఫొటోను అతికించి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేశాడు. ముఖ్యంగా ప్రహ్లాద్ పేరుతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ తెరిచినట్లు పోలీసులు నిర్ధారించారు.